
ఆంధ్రజ్యోతి

****

ANDHRAJYOTHY



నల్లగొండ

5

శనివారం 29 మార్చి 2025

హెల్ప్‌లైన్ నంబర్లు

దివ్యాంగులు, సీనియర్ సిటిజన్స్ సంక్షేమ శాఖ టోల్‌ఫ్రీ నెంబర్ 18005728980

నల్లగొండ	: 18004251442
యాదాద్రి	: 1800 425 7106
సూర్యాపేట	: 1800 425 1972

చికెన్ ధరలు

గుడ్డు డజన్ ధర : 60

జిల్లా	లైవ్	డ్రెస్	స్కిన్‌లెస్
యాదాద్రి	రూ.120	180	200
సూర్యాపేట	రూ.105	170	200
నల్లగొండ	రూ.110	180	210

ఉష్ణోగ్రత గరిష్ఠం 38.0 । కనిష్ఠం 23.0

మైనార్టీల సంక్షేమానికి పెద్దపీట

మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి



ఇఫ్తార్ విందులో మాట్లాడుతున్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

నల్లగొండ, మార్చి 28 (ఆంధ్రజ్యోతి): మైనార్టీల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. శుక్రవారం రాత్రి జిల్లా కేంద్రంలోని క్లాక్ టవర్ సెంటర్ సమీపంలోని మదీన మసీద్‌లో ముస్లింలకు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఆయన మాట్లాడారు. రంజాన్ మాసం ముస్లింలకు ఎంతో పవిత్రమైనదని, నెల రోజుల పాటు కఠినమైన ఉపవాస దీక్షలు చేపట్టి అల్లా అనుగ్రహాన్ని పొందుతారన్నారు. ముస్లిం మైనార్టీలు అన్ని రంగాల్లో రాణించేలా ప్రభుత్వం అన్ని అవకాశాలు కల్పిస్తోందన్నారు. కార్యక్రమంలో మునిసిపల్ మాజీ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, అదనపు కలెక్టర్ శ్రీనివాస్, మునిసిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్, ముస్లిం పెద్దలు డాక్టర్ హఫీజ్‌ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం మద్దతు ధరల చట్టం చేయాలి

సీపీఎం నేత జూలకంటి రంగారెడ్డి



కలెక్టరేట్ ఎదుట ధర్నాలో మాట్లాడుతున్న జూలకంటి రంగారెడ్డి

నల్లగొండ టౌన్, మార్చి 28 (ఆంధ్రజ్యోతి): రైతులు పండించిన పంటలకు కేంద్ర ప్రభుత్వం మద్దతు ధరల చట్టం చేయాలని, అన్ని రకాల ధాన్యానికి రాష్ట్ర ప్రభుత్వం బోనస్ చెల్లించాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు జూలకంటి రంగారెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం కలెక్టరేట్ ఎదుట నిర్వహించిన ధర్నాలో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ఉత్పత్తి ఖర్చులకు 50శాతం కలిపి మద్దతు ధరలు నిర్ణయించాలన్న ప్రతిపాదనను కేంద్రం తుంగలోకి తొక్కిందన్నారు. మద్దతు ధర కోసం పెద్ద ఎత్తున ఉద్యమించాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా నిధులు సాగుచేస్తున్న రైతులందరికీ విడుదల చేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు సీపీఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి పాలడుగు నాగార్జున, ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, నారి అయిలయ్య, బండ శ్రీశైలం, సయ్యద్ హాషం, పాలడుగు ప్రభావతి, సిహెచ్.లక్ష్మీనారాయణ, వి.వెంకటేశ్వర్లు, గంజి మురళీధర్, పి.నర్సిరెడ్డి, మల్లం మహేష్, దండెంపల్లి సత్తయ్య, రవి, శశిధర్‌రెడ్డి, వినోద్, శ్రీను, పాల్గొన్నారు.

కొనుగోలే బంగారమాయే

» తులం బంగారం రూ.91వేలు » పైపైకి ఎగబాకుతున్న పసిడి ధర



బంగారం మస్తు పిరమైంది. సామాన్య ప్రజలు కొనుగోలు చేయలేని స్థాయికి చేరింది. అమ్మాయి వివాహానికి కనీసం తులం బంగారమైనా కొనుగోలు చేద్దామనుకునే పేదలు పెరిగిన పసిడి ధరతో వెనకడుగు వేస్తున్నారు. తులమైనా పెట్టందే పెళ్లి ఎలా అంటూ ఆర్థికంగా మదనపడుతున్నారు. ఉమ్మడి జిల్లాలో నిత్యం 15 నుంచి 20 కిలోల బంగారం విక్రయాలు జరగాల్సి ఉండగా, పెరిగిన ధరలతో 60శాతం పైగా కొనుగోళ్లు తగ్గాయి. విక్రయాలు తగ్గడంతో బంగారం పనిచేసే వృత్తిదారులు పని లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. శుక్రవారం నాటికి 10 గ్రాముల బంగారం ధర రూ.91వేల పైచిలుకు ఉంది.

● (ఆంధ్రజ్యోతి, రామగిరి)

పన్ను చెల్లించేది అంతంతేనాయే

» చెల్లిస్తుంది రోజుకు రూ.150 మాత్రమే

» చెల్లించాల్సింది సుమారు రూ.5,400

» పెద్దమొత్తంలో ఎగవేస్తున్న బంగారం వర్తకులు



బంగారం కొనుగోలుపై వ్యాపారులు 3శాతం పన్ను ప్రభుత్వానికి చెల్లించాల్సి ఉంటుంది. తులం బంగారం ధర రూ.90వేలకు విక్రయిస్తే దీనిపై రూ.2,700 జీఎస్టీ చెల్లించాలి. కానీ ఉమ్మడి జిల్లాలో కొందరు వ్యాపారులు వ్యాపారాన్ని తక్కువగా చూపి జీఎస్టీ ఎగవేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఉమ్మడి జిల్లాలో సుమారు 760 జ్యూయలరీ దుకాణాలు ఉండగా, రోజుకు రూ.15.96 లక్షల జీఎస్టీ ఎగవేస్తున్నట్టు సమాచారం. ● (ఆంధ్రజ్యోతి, కోదాడ)

•6లో

మహిళలు ఆరోగ్యంగా ఉండాలి

కలెక్టర్ ఇలా త్రిపాఠి



వైద్య సిబ్బంది, ఐసీడీఎస్ సిబ్బందితో కలెక్టర్ ఇలా త్రిపాఠి

పెద్దఅడిశర్లపల్లి, మార్చి 28 (ఆంధ్రజ్యోతి): మహిళలు ఆరోగ్యంగా ఉన్నప్పుడే ఏదైనా సాధించవచ్చని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. శుక్రవారం గుడిపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య ఆరోగ్యశాఖ, మహిళా శిశు సంక్షేమశాఖ సంయుక్తంగా నిర్వహించిన అవగాహన సదస్సులో ఆమె మాట్లాడారు. భావితరాల భవిష్యత్తు గర్భిణుల చేతుల్లోనే ఉందని, వారు తీసుకునే ఆహారం, జాగ్రత్తలపై పుట్టే పిల్లల భవిష్యత్ ఆధారపడి ఉంటుందన్నారు. ప్రతీ మహిళ తప్పనిసరిగా పౌష్టికాహారం తీసుకోవడంతో పాటు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలను చేయించుకోవాలన్నారు. దేవరకొండ ప్రాంతంలో మహిళల్లో రక్తహీనత, మాతా శిశు మరణాలు, బాల్యవివాహాలు తదితర సమస్యలు అధికంగా ఉన్నాయని, అందుకే ఈ ప్రాంతాల్లో మహిళలు వివిధ జబ్బులతో బాధపడుతున్నట్టు గుర్తించామన్నారు. వీటన్నింటినీ అరికట్టేందుకు మహిళల్లో పౌష్టికాహారం, సరైన సమయంలో వైద్య చికిత్సలు, పిల్లల సంరక్షణపై అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్టు తెలిపారు.

అనంతరం ఎంపీడీవో, తహసీల్దార్ కార్యాలయంలో వసతులను పరిశీలించారు. మండల కేంద్రంలో పోలీస్‌స్టేషన్, ఇతర కార్యాలయాలు ఏర్పాటు చేయాలని పలువురు నాయకులు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఏఎస్పీ మౌనిక, డీఎంహెచ్‌వో పుట్ల శ్రీనివాస్, జిల్లా సంక్షేమ అధికారి కృష్ణవేణి, వైద్యురాలు విజయ, ఎంపీడీవో పద్మ, తహసీల్దార్ మధుహాసిని, డాక్టర్ రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

రైతుల సమస్యలపై ప్రభుత్వం స్పందించాలి

బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రేమేందర్‌రెడ్డి



'రైతు సత్యాగ్రహం'లో మాట్లాడుతున్న ప్రేమేందర్‌రెడ్డి

నల్లగొండ టౌన్, మార్చి 28 (ఆంధ్రజ్యోతి): రైతుల సమస్యలపై ప్రభుత్వం వెంటనే స్పందించాలని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రేమేందర్‌రెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం కలెక్టరేట్ ఎదుట ఉమ్మడి నల్లగొండ జిల్లా బీజేపీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో నిర్వహించిన 'రైతు సత్యాగ్రహం'కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. యాసంగి సీజన్ పూర్తి కావస్తున్నా ఇంకా రైతు భరోసా ఇవ్వలేదన్నారు. పూర్తిస్థాయిలో రైతులకు రుణమాఫీ చేయాలని, ప్రధానమంత్రి ఫసల్ బీమాను అమలు చేయాలని, ఎండిన వరి చేలకు ఎకరానికి రూ.30వేల చొప్పున పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. పంటలు చేతికి వచ్చే వరకు సాగునీరు, విద్యుత్ కొరత లేకుండా చూడాలన్నారు. దొడ్డు రకం ధాన్యానికి సైతం రూ.500 బోనస్ ఇవ్వాలని, వరి కోతలు మొదలైనందున వెంటనే ఐకేపీ కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలన్నారు. కార్యక్రమంలో నల్లగొండ జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడు గడ్డం వెంకట్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు గొంగడి మనోహర్ రెడ్డి, నాయకులు గోలి మధుసూదన్‌రెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి, సూర్యాపేట జిల్లా అధ్యక్షురాలు చల్లా శ్రీలతరెడ్డి, భువనగిరి జిల్లా అధ్యక్షుడు అశోక్‌గౌడ్, పడమటి జగన్ మోహన్‌రెడ్డి, పాల్గొన్నారు.



రంజాన్ వేళలు

ఇఫ్తార్: 6:34 (శనివారం సాయంత్రం)

సహర్: 4:51 (ఆదివారం ఉదయం)

బంగారం ధర భగ్గుమంటోంది. సామాన్యులు కొనలేని స్థాయికి ఎగబాకుతోంది. నాలుగేళ్లలో రెండింతలకు దగ్గరైంది. శుక్రవారం నాటికి బంగారం 10 గ్రాములు రూ.91వేల పైచిలుకు ఉంది. ఇదే తరహాలో వెండి ధరలు కూడా ఉన్నాయి. ప్రస్తుతం వెండి 10 గ్రాములు రూ.1000గా ఉంది. ఇక రేపోమాపో బంగారం రూ.లక్షకు చేరే అవకాశం ఉందని మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు. సామాన్యులు బంగారాన్ని కొనుగోలు చేయగలమా అనే స్థాయికి చేరుతోంది. ప్రస్తుతం కొనుగోళ్లు నేలచూపులు చూస్తున్నాయి.

- (ఆంధ్రజ్యోతి-రామగిరి)



కొనుగోలే బంగారమాయే..

- తులం బంగారం రూ.91వేలు
- పైపైకి ఎగబాకుతున్న పసిడి ధర
- అదే తరహాలో పరుగెడుతున్న వెండి ధర
- 60 శాతానికి తగ్గిన కొనుగోళ్లు

తెలుగు ప్రజలకు బంగారమంటే ఎనలేని మోజు. కొంత మంది బంగారు ఆభరణాలను అందం, హోదా కోసం ధరిస్తుంటే మరికొందరు ఆర్థిక రక్షణగా ఉంటుందని కొనుగోలు చేసి దాచుకుంటున్నారు. ఇలాంటి కారణాల వల్లే బంగారం, వెండి ధరలు అమాంతంగా పెరుగుతున్నాయి. ప్రధానంగా ఆడపిల్లల వివాహాలు చేస్తే మొట్టమొదటిగా బంగారానికే ప్రాధాన్యమిస్తుంటారు. గతంలో ఉన్నతవర్గాలు 20 నుంచి 50 తులాల వరకు కొనుగోలు చేస్తుండగా, మధ్యతరగతి వర్గాలు కనీసం 5 తులల వరకు కొనుగోలు చేసేవారు. ఇక పేద కుటుంబాల వారు వారి కుమార్తెల వివాహాలు జరిపితే కనీసం తులం బంగారమైన కొనుగోలు చేసేవారు. కానీ, ఇప్పుడు పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి. వివాహ సమయాల్లో 500 గ్రాములు కొనుగోలు చేసే ఉన్నతవర్గాల వారు ఇప్పుడు 100గ్రాములు కొనుగోలుతో సర్దుకునే పరిస్థితి. వీరికి పెద్దగా ఇబ్బంది కాకున్నప్పటికీ మధ్య, పేద తరగతుల వారు ఇబ్బందులు ఎదుర్కొకతప్పదు. కనీసం తులం బంగారం కొనాలన్నా రూ.లక్ష వరకు వెచ్చించాల్సిన వస్తుండటంతో కొనుగోలు అందని ద్రాక్షగా మారుతోంది.



తగ్గిన విక్రయాలు

నల్లగొండ జిల్లాలో నల్లగొండ, మిర్యాలగూడ, దేవరకొండ, చిట్యాల, నార్కట్‌పల్లి, మునుగోడు, కొండమల్లేపల్లి, సంస్థాన్ నారాయణపురం వంటి పట్టణాల్లో జ్యూయలరీ దుకాణాలు ఉన్నాయి. వీటి ద్వారా ప్రతి రోజూ 15 నుంచి 20 కిలోల వరకు బంగారం విక్రయాలు సాగుతుంటాయి. వివాహ శుభముహర్తాల్లో అయితే విక్రయాలు రెట్టింపుస్థాయిలోనే జరుగుతుంటాయి. అయితే వివాహ శుభముహర్తాలు ఉన్నప్పటికీ ప్రస్తుతం ధర రూ.91వేల పైచిలుకు చేరడంతో మూడు నుంచి నాలుగు కిలోలు మాత్రమే విక్రయాలు జరుగుతున్నట్లు వ్యాపారులు చెబుతున్నారు. ఆ మేరకు వ్యాపారం 60శాతానికి పైగా పడిపోయినట్లు స్పష్టమవుతోంది.

పాతికేళ్లలో 20రెట్లు

బంగారం ధర పాతికేళ్లలో 20 రెట్లు పెరిగింది. 2000 సంవత్సరంలో తులం(10 గ్రాములకు) రూ.4,000 ఉండగా ఐదేళ్ల అనంతరం 2005కు రూ.6,500కు చేరింది. ఆ తర్వాత 2010 నాటికి రూ.21,200లకు చేరింది. ఈ మధ్యలోనే మూడేరెట్లు ధర పెరిగింది. 2015 నాటికి రూ.27,200 ఉండగా 2020 నాటికి రూ.40,600 చేరుకుంది. మరో ఐదేళ్ల ప్రస్తుం శుక్రవారం నాటికి రూ.91,000 పలుకుతోంది. ఈ ఐదేళ్లలో రెండింతలైంది.

హెచ్చుకు కారణాలివే..

అంతర్జాతీయ మార్కెట్‌లో బంగారం, క్రూడ్‌ఆయిల్ వంటి వాటికి మంచివిలువ, మార్కెట్ ఉంటుంది. ఎక్కువశాతం క్రూడ్‌ఆయిల్‌పై పెట్టుబడి పెట్టే పారిశ్రామికవేత్తలు ప్రస్తుతం బంగారంపై మక్కువచూపడంతో ధరల పెరుగుదలకు కారణమని వ్యాపారులు పేర్కొంటున్నాయి. దీంతో పాటు విదేశాల నుంచి బంగారు ఎక్కువగా దిగుమతి అవుతోంది. పన్నుల శాతం పెరగడం కూడా మరో కారణంగా జ్యూయలరీ వ్యాపారులు చెపుతున్నారు.



ధరల ప్రభావం వృత్తిదారులపై పడింది

బంగారం, వెండి ధరల పెరుగుదల ప్రభావం ప్రధానంగా బంగారం పనిచేసే వృత్తిదారులపైనే పడింది. ఎవరైనా ఆర్డర్ ఇస్తే పెట్టుబడులు పెట్టి వస్తువులు తయారు చేయాల్సి వస్తోంది. ఆర్డర్ తీసుకునే సమయంలో ఉన్న ధర డెలివరీ సమయంలో ఉండడంలేదు. అప్పు తెచ్చి పెట్టుబడులు పెట్టిన వారు తీవ్రంగా నష్టపోవాల్సిన పరిస్థితి. ఇకపోతే మరి కొందరు కస్టమర్లు రెడీమెడ్ జ్యూయలరీ దుకాణాల వైపే మొగ్గు చూపడంతో వృత్తిదారులకు పనిదొరకకుండా పోయింది.

- రాగిఫణి విష్ణుమూర్తి, స్వర్ణకారుడు



సామాన్యులు కొనలేని పరిస్థితి

పెరిగిన బంగారం ధరలకు కారణంగా సామాన్యులు బంగారం కొనలేని పరిస్థితి. కనీసం తులం బంగారం కొనాలన్నా రూ.లక్ష కావాల్సిందే. ఇటువంటి పరిస్థితుల్లో మధ్యతరగతి వర్గాల వారు ఆడపిల్లల పెళ్లిళ్ల సమయాల్లో అయినా బంగారం కొనాలంటే జంకాల్సి వస్తోంది. ధరలు తగ్గితే వృత్తిదారులకు, కొనుగోలు చేసే మధ్యతరగతి వర్గాలకు అనుకూలంగా ఉంటుంది.

- కంచనపల్లి లక్ష్మి, నల్లగొండ



విక్రయాలు బాగా తగ్గాయి

జిల్లాలో సుమారుగా 2 నుంచి 3వేల వరకు స్వర్ణకారులు ఉంటారు. గతంలో వివాహ సీజన్‌లో అంతోఇంతో వ్యాపారం నడిచేది. ప్రస్తుతం బంగారం ధర రూ.90 వేలకు పైచిలుకు ఉండడంతో జిల్లా వ్యాప్తంగా వ్యాపారాలు 60శాతానికి పైగా పడిపోయాయి. ధరలు నియంత్రణగా ఉంటే వ్యాపారులకు, కొనుగోలుదారులకు అనుకూలంగా ఉంటుంది.

- రాచకొండ గిరి, స్వర్ణకార సంఘ జిల్లా అధ్యక్షుడు





పన్ను చెల్లించేది అంతంతేనాయే

- చెల్లిస్తుంది రోజుకు రూ.150 మాత్రమే
- చెల్లించాల్సింది సుమారు రూ.5,400
- పెద్దమొత్తంలో పన్నులు ఎగవేస్తున్న బంగారం వర్తకులు



(ఆంధ్రజ్యోతి-కోదాడ)

పెరుగుతున్న బంగారం ధరలతో కొంత కొనుగోలు తగ్గినప్పటికీ, రెండు నెలల క్రితం వరకు ఉమ్మడి నల్లగొండ జిల్లాలో బంగారంవ్యాపారం కళకళలాడింది. కొనుగోళ్లకు తగ్గట్టుగా కాకుండా వ్యాపారులు ప్రభుత్వానికి తప్పుడు లెక్కలు చూపిస్తుండటంతో జీఎస్టీ రూపంలో వచ్చే ఆదాయం అంతంతా మాత్రంగానే ఉంది. రోజుకు పావు, అర తులం బంగారం విక్రయం, కొనుగోలు చేయడం వ్యాపారులకు సహజం. అంతవరకు బాగానే ఉన్నా వారికి వస్తున్న ఆదాయంలో ప్రభుత్వానికి పన్నుల రూపంలో రావాల్సిన ఆదాయం సమకూరడం లేదన్న ఆరోపణలున్నాయి. కొందరు వ్యాపారులు రోజుకు రూ.5వేల వ్యాపారం మాత్రమే జరుగుతుందని, రూ.100కు జీఎస్టీ 3శాతం చొప్పున రూ.150 చెల్లిస్తున్నట్లు సమాచారం. వాస్తవానికి ఒక్కో దుకాణంలో రోజుకు రెండుతులాల విక్రయాలతో రూ.1.80లక్షల వ్యాపారం జరుగుతోంది.ఆ చొప్పున జీఎస్టీ రూపంలో ప్రభుత్వానికి రూ.5,400 చెల్లించాల్సి ఉంటుంది. కానీ చెల్లిస్తుంది మాత్రం రూ.150లు. దీంతో ప్రభుత్వానికి ఆదాయానికి రూ.5,250 గండిపడుతోంది. ఉమ్మడి జిల్లాలో 760 దుకాణాలు ఉన్నాయి. వాటిలో 40శాతం దుకాణాదారులు ప్రభుత్వానికి తప్పుడు లెక్కలు ఇస్తూ రోజుకు రూ.15.96లక్షలు, నెలకు రూ.4.78 కోట్లు ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నట్లు సమాచారం.

ఉమ్మడి జిల్లాలో రోజుకు రూ.13.68 కోట్ల విక్రయాలు

ఉమ్మడి జిల్లాలో సుమారు 760 దుకాణాలు ఉన్నట్లు సమాచారం. ఆయా దుకాణాల్లో రోజుకు రెండు తులాల చొప్పున విక్రయించినా 1,520 తులాల విక్రయాలు జరుగుతున్నట్లు సమాచారం. తులం రూ.91వేల చొప్పున, నిత్యం ఆయా దుకాణాల్లో రూ.13.68 కోట్ల వ్యాపారం నడుస్తోంది. ఆయా విక్రయాలపై ప్రభుత్వానికి జీఎస్టీ రూపంలో నిత్యం రూ.41.04లక్షల ఆదాయం రావాల్సి ఉంటుంది.

ఉదాసీనతే కారణమా..

అధికారులఉదాసీనతే పన్ను ఎగవేతదారులకు వరంగా మారింది. వాణిజ్యపన్నుల శాఖలో తగినంత సిబ్బంది లేకపోవటం. తనిఖీలు సక్రమంగా జరగకపోవటంతో కొందరు వ్యాపారులు దానిని అలుసుగా తీసుకొని,తప్పుడులెక్కలు చూపిస్తున్నట్లు తెలుస్తోంది.

60శాతం వ్యాపారులు జీఎస్టీ చెల్లింపు

ఉమ్మడి జిల్లాలోని 760 దుకాణదారుల్లో సుమారు 60శాతం వ్యాపారులు 456మంది ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా జీఎస్టీ చెల్లిస్తున్నట్లు సమాచారం. విక్రయించినా, కొనుగోలు చేసినా ప్రభుత్వ నిబంధనలు పాటిస్తూ, ప్రభుత్వ ఆదాయానికి సహకరిస్తున్నట్లు సమాచారం. తప్పుడులెక్కలు చూపిస్తూ వ్యాపారం చేస్తూ, ప్రభుత్వ ఆదాయానికి గండికొడుతున్న వారిపై వాణిజ్యశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని విశ్లేషకులు సూచిస్తున్నారు.

రోజుకు రూ.15.96 లక్షల ఆదాయానికి గండి

ఇదిలా ఉండగా 760 దుకాణాల్లో సుమారు 40శాతం దుకాణాల్లో అంటే 304 దుకాణాల్లో రోజుకు రూ.5వేలు మాత్రమే విక్రయాలు జరుగుతున్నట్లు చూపిస్తున్నారు. దీంతో ప్రభుత్వానికి రోజుకు రూ.15.96 లక్షల ఆదాయానికి గండిపడుతున్నట్లు సమాచారం. వాస్తవానికి ఆయా దుకాణాల్లో రోజు రెండు తులాల చొప్పున విక్రయించినా 608 తులాలు విక్రయించినట్లు లెక్క. ఆ మేరకు రూ.54,7,20,000 వ్యాపారం జరుగుతున్నట్లు ఆ చొప్పున జీఎస్టీ రూపంలో ప్రభుత్వానికి రూ.16.41 లక్షలు రావాల్సి ఉంటుంది. రోజువారీ వ్యాపారం రూ.5వేల చొప్పున 304 దుకాణాల్లో రూ.15.20 లక్షలు మాత్రమేనని, దానికి జీఎస్టీ రూపంలో రూ.4,56,000 మాత్రమే చెల్లిస్తున్నారు. కాగా నిత్యం ప్రభుత్వానికి రూ.15.95 లక్షలు, నెలకు రూ.4.78 కోట్లు, ఏడాదికి రూ.57.43 కోట్ల పన్ను ఎగవేస్తున్నట్లు సమాచారం.

వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరు మృతి



సతీష్(ఫైల్‌ఫొటో)

సూర్యాపేట రూరల్, మార్చి 28 (ఆంధ్రజ్యోతి) : సూర్యాపేట జిల్లా సూర్యాపేట మండలంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందాడు. ఎస్‌ఐ బాలునాయక్, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం అర్వపల్లి మండలం అడివెంల గ్రామానికి చెందిన పేరెల్లి అంజయ్య, మల్లమ్మ కుమారుడు సతీష్(26) సూర్యాపేట నుంచి స్వగ్రామానికి బైక్‌పై వెళ్తున్నాడు. మార్గమధ్యలోని రాజనాయక్ తండా సమీపంలోకి రాగానే ఎదురుగా వస్తున్న డీసీఎం వాహనం ఢీకొని అక్కడికక్కడే మృతి చెందాడు, మృతుడు అవివాహితుడు కాగా ఆయనకు ముగ్గురు అక్కలు, సోదరుడు ఉన్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

చౌటుప్పల్‌లో వృద్ధుడు...

చౌటుప్పల్ రూరల్, మార్చి 28 (ఆంధ్రజ్యోతి) : యాదాద్రిభువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం తూప్రాన్‌పేటలో జాతీయరహదారిపై శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో వృద్ధుడు మృతి చెందాడు. సీఐ మన్మధకుమార్ తెలిపిన వివరాల ప్రకారం భూదాన్‌పోచంపల్లి మండలం జలాల్‌పూర్‌కు చెందిన గుండ్ల యాదయ్య(70) తన కుమార్తె ఉంటున్న గ్రామానికి మోపెడ్‌పై వెళ్లి వస్తున్నాడు. తూప్రాన్‌పేట జాతీయరహదారిపై విజయవాడ నుంచి వెళ్తున్న గుర్తుతెలియని కారు ఢీకొట్టింది. ఈ సంఘటనలో తీవ్రగాయాలైన యాదయ్య అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. మృతదేహాన్ని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టం నిర్వహించారు. యాదయ్య అల్లుడు సత్యనారాయణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

తాటిచెట్టు పైనుంచి పడి గీత కార్మికుడు ..



అంజయ్య(ఫైల్‌ఫొటో)

మునుగోడు రూరల్, మార్చి 28 (ఆంధ్రజ్యోతి) : నల్లగొండ జిల్లా మునుగోడు మండలం గూడపూర్ గ్రామంలో తాటిచెట్టు పైనుంచి పడి గీత కార్మికుడు మృతి చెందాడు. ఈ సంఘటన శుక్రవారం జరిగింది. గూడపూర్ గ్రామానికి చెందిన గీత కార్మికుడు దేశిడి అంజయ్య(60)కు గురువారం సాయంత్రం తాటిచెట్టు పైనుంచి జారిపడి గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు నల్లగొండ ఏరియా ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్సపొందుతూ మృతి చెందాడు. ఘటనపై అంజయ్య అల్లుడు వీరమళ్ల నర్సింహ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్‌ఐ రవి తెలిపారు.

ఆర్థిక ఇబ్బందులతో ట్రాక్టర్ డ్రైవర్ ఆత్మహత్య



శివ(ఫైల్‌ఫొటో)

మునుగోడు రూరల్, మార్చి 28 (ఆంధ్రజ్యోతి): ఆర్థిక ఇబ్బందులు తాళలేక యువకుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ సంఘటన నల్లగొండ జిల్లా మునుగోడు మండలంలోని కిష్టాపురం గ్రామ శివారులో జరిగింది. ఎస్‌ఐ ఇరుగు రవి తెలిపిన వివరాల ప్రకారం కిష్టాపురం గ్రామానికి చెందిన అరూరి శివ(25) ట్రాక్టర్ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. ఇటీవల ఆర్థిక ఇబ్బందులతో ఈ నెల 26న ఇంటి నుంచి వెళ్లి గ్రామశివారులో చెట్టుకు ఉరివేసుకున్నాడు. శనివారం శివను గమనించిన గ్రామస్థులు కుటుంబసభ్యులకు సమాచారమిచ్చారు. పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించి పోస్టుమార్టం నిమిత్తం నల్లగొండ ప్రభుత్వాస్పత్రికి మృతదేహాన్ని తరలించారు. శివ తండ్రి సాయిలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్‌ఐ రవి తెలిపారు.

కుర్మేడులో మతిస్థిమితం లేని మహిళ...

చింతపల్లి, మార్చి 28 (ఆంధ్రజ్యోతి) : నల్లగొండ జిల్లా చింతపల్లి మండలంలోని కుర్మేడుకు చెందిన మతిస్థిమితం లేని మహిళ ఆత్మహత్యకు పాల్పడింది. శుక్రవారం చింతపల్లి ఎస్‌ఐ యాదయ్య తెలిపిన వివరాల ప్రకారం కుర్మేడు గ్రామానికి చెందిన అనుమంతుల వెంకటయ్యకు అదే గ్రామానికి చెందిన వెంకటమ్మ(50)తో 30ఏళ్ల క్రితం వివాహమైంది. కొన్నేళ్ల తర్వాత వీరికి ఇద్దరు కుమారులు కలిగారు. అప్పటి నుంచి భార్యాభర్తల మధ్య గొడవలు మొదలయ్యాయి. వెంకటమ్మ తీవ్ర మనస్తాపం చెంది గ్రామంలో మానసికంగా ఇబ్బంది పడుతోంది. దీంతో వెంకటయ్య అదే గ్రామానికి చెందిన పార్వతమ్మను రెండో వివాహం చేసుకున్నాడు. కుర్మేడు గేట్ వద్ద ఇల్లు నిర్మించుకోని అక్కడే ఉంటున్నాడు. మొదటి భార్య వెంకటమ్మ స్వగ్రామంలో ఉండగా నెల రోజుల నుంచి ఉదయం, సాయింత్రం భార్యను చూసేందుకు వెంకటయ్య వచ్చివెళ్తున్నాడు. వెంకటమ్మ ఇంటి పక్కనే ఆమె వదిన గౌని లింగమ్మ, ఇద్దరు కుమారులు శ్రీశైలం, శ్రీనుతో కలిసి ఉంటుంది. గురువారం ఉదయం ఇంట్లో లేని సమయంలో ఉరి వేసుకుంది. మధ్యాహ్నం లింగమ్మ కుటుంబ సభ్యులు వెంకటమ్మ ఇంట్లోకి వెళ్లి చూసే సరికి ఆమె మృతి చెందింది. భర్త వెంకటయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యప్తు జరుపుతున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

మద్యంమత్తులో వాహనం నడిపిన వ్యక్తికి జైలు

మరో ఆరుగురికి రూ.1000 చొప్పున జరిమానా

సూర్యాపేట క్రైం, మార్చి 28 (ఆంధ్రజ్యోతి): మద్యం మత్తులో వాహనం నడిపిన వ్యక్తికి సూర్యాపేట స్పెషల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ బీ వెంకటరమణ రెండు రోజుల జైలు శిక్ష విధించినట్లు సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ట్రాఫిక్ ఎస్‌ఐ ఆర్. సాయిరాం తెలిపారు. ఈ నెల 27న సూర్యాపేటలోని పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ సిబ్బంది డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు. అందులో మోతాదుకు మించి ఏడుగురు మద్యం తాగి వాహనాలు నడుపుతుండగా పట్టుకుని వారిపై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. శుక్రవారం వారిని కోర్టులో హాజరుపర్చగా ఒకరికి రెండు రోజుల జైలు, మరో ఆరుగురికి రూ.8 వేల చొప్పున జరిమానా విధించినట్లు ఎస్‌ఐ తెలిపారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించి నడిపితే ఎలాంటి ఇబ్బందులు ఉండవన్నారు.

నేర ప్రవర్తన మార్చుకోకుంటే కఠినచర్యలు

భువనగిరి టౌన్, మార్చి 28 (ఆంధ్రజ్యోతి) : నేర ప్రవర్తనను మార్చుకోకుంటే కఠినచర్యలు తీసుకుంటామని ఏసీపీ కే రాహుల్‌రెడ్డి రౌడీషీటర్లను హెచ్చరించారు. యాదాద్రిభువనగిరి జిల్లా కేంద్రంలో భువనగిరిటౌన్, రూరల్, బీబీనగర్, బొమ్మలరామారం పోలీస్‌స్టేషన్ల పరిధిలోని రౌడీషీటర్లకు శుక్రవారం భువనగిరిలో నిర్వహించిన రౌడీషీటర్లకు కౌన్సెలింగ్ నిర్వహించారు. శాంతి భద్రతలకు భంగం కలిగించినా, ఇతర క్రిమినల్ చర్యలకు పాల్పడినా పీడీయాక్ట్ నమోదు చేస్తామన్నారు. ఊరు విడిచి వెళ్లేముందు స్థానిక పోలీసులకు తప్పనిసరిగా సమాచారం ఇవ్వాలన్నారు. మాదకద్రవ్యాల సరఫరా, వినియోగానికి దూరంగా ఉండాలన్నారు. ప్రవర్తనను మార్చుకుంటే రౌడీషీట్ తొలగించే అవకాశాలను పరిశీలిస్తామన్నారు.పోలీస్‌స్టేషన్ రికార్డులను పరిశీలించి అనుమానిత వ్యక్తులు, రౌడీషీటర్లపై నిఘా పెట్టాలని పోలీస్ అధికారులకు సూచించారు. సీఐలు, ఎస్‌ఐలు సురేష్‌కుమార్, చంద్రబాబు, సంతోష్‌కుమార్, ప్రభాకర్‌రెడ్డి, శ్రీశైలం పాల్గొన్నారు.



రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ చేస్తున్న ఏసీపీ రాహుల్‌రెడ్డి)

బాలికపై లైంగిక దాడికి యత్నం

ఆత్మకూరు(ఎస్), మార్చి 28 (ఆంధ్రజ్యోతి) : పొట్టకూటి కోసం ఇటుక బట్టీలో పనిచేసేందుకు ఒడిశా రాష్ట్రం నుంచి వచ్చిన బాలికపై యజమాని లైంగిక దాడికి యత్నించాడు. సూర్యాపేట జిల్లా ఆత్మకూరు(ఎస్) మండలం పాతసూర్యాపేట గ్రామశివారులో ఈ నెల 26వ తేదీన ఈ సంఘటన జరిగింది. ఈ ఘటనపై శుక్రవారం ఎస్‌ఐ శ్రీకాంత్‌గౌడ్ విచారణ నిర్వహించారు. ఇందుకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. ఒడిశా రాష్ట్రానికి చెందిన కూలీలు ప్రతి సంవత్సరం ఆత్మకూరు(ఎస్) మండల పరిధిలోని ఇటుక బట్టీల్లో పనిచేసేందుకు వచ్చి వెళుతుంటారు. మూడు నెలల క్రితం 40మంది కూలీలు పనికి వచ్చిన కూలీలు, బట్టీ ప్రాంతంలోనే గుడిసెలు వేసుకుని నివాసం ఉంటున్నారు. బుధవారం సాయంత్రం మద్యం మత్తులో ఇటుక బట్టీ వద్దకు వచ్చిన నిర్వాహకుడు గోగినేని వెంకటరమణ 15ఏళ్ల బాలికను దగ్గరికి పిలిచాడు. 'ఉత్సాహంగా పనిచేస్తున్నావు, నీకు స్వీట్ ఇస్తానంటూ' తన గదిలోకి పిలిపించాడు. బాలిక గదిలోకి వెళ్లిన వెంటనే తలుపులు పెట్టి లైంగిక దాడికి యత్నించాడు. బాలిక భయంతో కేకలు వేస్తూ తలుపులు తీసుకుని బయటికివచ్చి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులకు తెలిపింది. ఈ ఘటనపై కుటుంబ సభ్యులు యజమానిపై ఆగ్రహం వ్యక్తంచేయటంతో వారికి ఏదోరకంగా నచ్చజెప్పేందుకు ఇటుక బట్టీ యజమాని ప్రయత్నించాడు. ఒక సందర్భంలో డబ్బులు ఎర చూపినా వినకపోవడంతో బెదిరింపులకు ప్రయత్నించినట్లు తెలుస్తోంది. ఘటనపై గురువారం సాయంత్రం బాలిక తల్లిదండ్రులు ఆత్మకూరు(ఎస్) పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదుచేశారు. ఆ మేరకు ఎస్‌ఐ శ్రీకాంత్‌గౌడ్ సంఘటనా స్థలానికి చేరుకుని విచారించారు. యజమానిపై చర్యలు తీసుకోవాలని బాధిత కుటుంబ సభ్యులు కోరటంతో ఉన్నతాధికారుల సూచన మేరకు ఇటుక బట్టీ యజమానిపై పోక్సో, లేబర్ యాక్ట్, జువైనల్, తదితర సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ తెలిపారు. శుక్రవారం ఉదయం బాలికను భరోసా కేంద్రానికి తరలించి, వాంగ్మూలం తీసుకుని, న్యాయమూర్తి ముందు సమర్పించినట్లు తెలిపారు. నిందితుడిని అదుపులోకి తీసుకున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

ఇంజన్‌లో మంటలతో టిప్పర్ దగ్ధం



ప్రమాదవశాత్తు దగ్ధమైన టిప్పర్

మోత్కూరు, మార్చి 28 (ఆంధ్రజ్యోతి): యాదాద్రిభువనగిరి జిల్లా మోత్కూరు మండలం పొడిచేడు గ్రామశివారులో గురువారం అర్ధరాత్రి టిప్పర్ వాహనం దగ్ధమైంది. ఎస్‌ఐ నాగరాజు తెలిపిన వివరాల ప్రకారం నల్లగొండ పట్టణానికి చెందిన ఏమిరెడ్డి జలందర్‌రెడ్డికి చెందిన 12 టైర్ల టిప్పర్ మరమ్మతులకు గురై అక్కడికక్కడ నిలిచిపోతోంది. దానికి మరమ్మతు చేయించడానికి డ్రైవర్ వేముల వెంకటేశం అమ్మనబోలు, మోత్కూరు మీదుగా హైదరాబాద్‌కు తీసుకెళ్తున్నాడు. గురువారం అర్ధరాత్రి దాటాక పొడిచేడు శివారులో ఇంజన్‌లో మంటలులేచాయి. వెంటనే డ్రైవర్ భయంతో దిగి వెళ్లిపోయాడు. టిప్పర్ దగ్ధమవుతుండటం చూసి గుర్తుతెలియని వ్యక్తి అగ్నిమాపక కేంద్రానికి సమాచారమిచ్చాడు. దీంతో సంఘటనా స్థలానికి వెళ్లి అగ్నిమాపక సిబ్బంది మంటలు ఆర్పివేశారు. అప్పటికే టిప్పర్ పూర్తిగా కాలిపోయింది. జలందర్‌రెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్టు ఎస్‌ఐ నాగరాజు తెలిపారు.

నిమిషాల్లో..చిత్రం చిత్తరువాయెగా!

- అచ్చుతీసినట్లు పెన్సిల్ డ్రాయింగ్ వేస్తున్న పోచయ్య
- తన నైపుణ్యాలతో ఆకట్టుకుంటున్న కళాకారుడు

(ఆంధ్రజ్యోతి-నల్లగొండ)

నల్లగొండ జిల్లా కేంద్రంలోని రవీందర్‌నగర్ కాలనీలో ఓ వేప చెట్టు కింద కూర్చున్న ఈ యువకుడి పేరు పోచయ్య. ఈయన పెన్సిల్ స్కెచ్ కళాకారుడు. జగిత్యాల జిల్లాకు చెందిన ఆ కళాకారుడు రెండు తెలుగు రాష్ట్రాల్లో తిరుగుతూ తన కళానైపుణ్యంతో పెన్సిల్ స్కెచ్ ద్వారా బొమ్మలు గీస్తూ జీవనోపాధి పొందుతున్నాడు. ఇప్పటికే తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని అన్నిజిల్లాల్లో పర్యటిస్తూ బొమ్మలు గీస్తుంటారు. మహిళలు, పురుషులు, చిన్నారుల ఫొటోలను తన సెల్‌లో చూసుకుంటూ పేపర్‌పై పెన్సిల్‌తో వేగంగా గీస్తుంటాడు. అచ్చుతీసినట్లు బొమ్మ గీయడం పోచయ్య ప్రత్యేకత. ఏదో ఒక చెట్టు కింద చల్లటి ప్రదేశం, ప్రశాంతమైన వాతావరణాన్ని చూసుకొని దారిన పోయేవారిని తన బొమ్మల ద్వారా ఆకట్టుకుంటూ ప్రతి రోజూ ఓ 10 బొమ్మలను గీస్తూ ఉపాధి పొందుతున్నాడు.



ఫోన్‌లో చూస్తూ చిత్రం వేస్తున్న పోచయ్య

పెన్సిల్ స్కెచ్ డ్రాయింగ్

పోచయ్య ప్రస్తుతం నల్లగొండ పట్టణంలో పర్యటిస్తూ పెన్సిల్ స్కెచ్ డ్రాయింగ్ వేస్తున్నాడు. అతడి పెన్సిల్ స్కెచ్ విధానాన్ని చాలా మంది పరిశీలిస్తూ ఆసక్తితో తమ చిత్రాలు గీయించుకుంటున్నారు. ఫొటోను చూసుకుంటూ బొమ్మలు గీయడంతో పాటు మనిషి ఎదురుగా ఉంటే ఆ వ్యక్తిని చూస్తూ బొమ్మలు గీయడం పోచయ్య ప్రత్యేకత. తనకు వచ్చిన ఈ విద్యతో అనేక ప్రాంతాలను పర్యటిస్తూ జీవనోపాధిని పొందుతున్నాడు. తనకు వచ్చిన కళానైపుణ్యాన్ని ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉన్న ధరలో అందిస్తూ అబ్బురపరుస్తున్నాడు. 2011 నుంచి ఇలా వివిధ పట్టణాల్లో పర్యటిస్తూ ఎఎన్నో బొమ్మలను గీసి ప్రజల మన్ననలు పొందుతున్నాడు.





20 నిమిషాల్లోనే అద్భుతంగా..

చిత్రాన్ని బట్టి 15 నుంచి 20 నిమిషాల్లో పోచయ్య అద్భుతంగా పెన్సిల్‌తో వేసి ప్రదర్శిస్తున్నాడు. ఇద్దరు చిన్నారులతో పాటు ఓ పాప చిత్రంతో కూడిన పెన్సిల్ స్కెచ్ అంటూ బోర్డును ఏర్పాటు చేసుకున్నాడు. ఆ దారిన వచ్చిపోయే వాళ్లు ఆ చిత్రాలను చూసి పోచయ్యను సంప్రదిస్తున్నారు. 20 నిమిషాల్లో గీసిన ఇద్దరు చిన్నారుల చిత్రం అందరినీ ఆకట్టుకుంటోంది.

ప్రజల నుంచి ఆదరణ బాగా ఉంది

నేను గీస్తున్న బొమ్మలతో జీవనోపాధి బాగానే ఉంది. నాకు తెలిసిన కళను వ్యక్తీకరిస్తూ ముందుకు సాగుతున్నా. రెండు తెలుగు రాష్ట్రాల్లో తిరుగుతూ ప్రజల బొమ్మలను గీస్తూ వారిని సంతోష పెడుతున్నా. ఎంతో మంది నా బొమ్మలకు ఆకర్షితులయ్యారు. పెన్సిల్ స్కెచ్‌తో అందమైన బొమ్మలను గీస్తూ ఆకట్టుకుంటున్నా. ఈ డ్రాయింగ్ ద్వారా నాకు ఉపాధి కలగడమే కాకుండా ఎంతో మందికి ఇష్టమైన పెన్సిల్ డ్రాయింగ్ బొమ్మలను అందిస్తున్నా. నేను గీచిన బొమ్మలను ఫ్రేమ్ చేయించుకుంటే అనేక సంవత్సరాలు మన కళ్ల ఎదురుగానే ఉంటుంది.

పోచయ్య, పెన్సిల్ స్కెచ్ కళాకారుడు, జగిత్యాల జిల్లా

పరిధి దాటితే అదనపు భారం

- విద్యుత్ మీటర్ల వినియోగం పై అవగాహన తప్పని సరి
- డెవలప్‌మెంట్ చార్జీలు పడకుండా చూసుకోవాలి



(ఆంధ్రజ్యోతి-భువనగిరి రూరల్)

వేసవిలో విద్యుత్ పొదుపు పాటించకుంటే అదనంగా ఛార్జీలు చెల్లించాల్సి ఉంటుంది. వినియోగం పెరిగితే అధికచార్జీలతో పాటు డెవలప్ మెంట్ ఛార్జీలు చెల్లించాల్సి ఉంటుంది. అధికంగా ఛార్జీలు చెల్లించాలని అధికారులు నోటీసులు జారీ చేస్తారు. దీనిపై అవగాహన పెంచుకొని సరిదిద్దుకుంటే డెవలప్‌మెంట్ చార్జీల నుంచి తప్పించుకోవచ్చు.

మీటరుకు దరఖాస్తు చేసే సమయంలో..

సాధారణంగా విద్యుత్ మీటర్‌కు దరఖాస్తు చేసుకునే సమయంలో వినియోగదారుల్లో చాలామంది 1 కిలోవాట్ సామర్థ్యంచాలంటూ డీడీలు చెల్లిస్తారు. ఆ సమయంలో తమకు నాలుగు బల్బులు, రెండు ఫ్యాన్లు, టీవీ ఉన్నట్లుగా పేర్కొంటారు. విద్యుత్ మీటరు వచ్చిన తర్వాత ఇంటిలో కూలర్, ఫ్రిజ్, ఏసీ, వాషింగ్ మిషన్, రైస్ కుక్కర్ వంటి ఉపకరణాలతో విద్యుత్‌ను వినియోగిస్తారు. దీంతో ఆ ఇంటికి దరఖాస్తు చేసుకున్న లోడ్ కంటే అధిక లోడ్ పడుతుంది. దీంతో ఈ భారం విద్యుత్ ఫీడర్‌పై పడుతోంది. తద్వారా విద్యుత్ అధికారులు అధిక భారాన్ని అధి గమిం చడానికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తారు. కొత్త విద్యుత్ స్తంభాలు, కొత్త విద్యుత్ లైన్లు వేస్తారు. దీనికి అయ్యే ఖర్చును ఎవ్వరైతే అధిక లోడ్ వినియోగించుకుంటారో వారిపై అదనపు చార్జీలు వేస్తారు. అందుకే మ నం ఇంటికి దరఖాస్తు చేసుకునే మీటరు సామర్థ్యం లోడ్ ప్రకారం విద్యుత్‌ను వినియోగించుకోవాలి.

సామర్థ్యం పెరిగితే గుర్తించాలి

ఇంట్లోకి అదనంగా విద్యుత్ ఉపకరణాలు తెచ్చుకుంటే వాటికి ఎంత విద్యుత్ అవసరమో తెలుసుకోవాలి. విద్యుత్ అధికారులతో మాట్లాడి వారు సూచించిన విధంగా మన విద్యుత్ మీటరు పరిధిని మార్చాలని దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. అదనంగా ఒక కిలోవాట్‌కు రూ. 1200, సెక్యూరిటీ డిపాజిట్ కింద రూ.200ను మీ సేవాలో చెల్లించాల్సి ఉంటుంది. ఈ విధంగా చేస్తే మన విద్యుత్ మీటరు పరిధి వారం రోజుల్లో మారుతుంది. ఆ తర్వాత మనకు అధిక లోడ్ భయం ఉండదు. డెవలప్ మెంట్ ఛార్జీలు పడవు. ఈవిషయాలు తెలియక చాలామంది విద్యుత్ వినియోగదారులు నిర్లక్ష్యం చేస్తూ ఉంటారు. మనం తక్కువ యూనిట్లే వాడుతున్నాము కదా అని సమాధానం వస్తుంది. అయితే మన ఇంట్లోని ఉపకరణాలను అన్నింటిని ఒకేసారి వినియోగించుకున్నప్పుడు మీటరులో అధిక లోడ్ నమోదవుతుంది. ఆ ప్రకారం అధికారులు మనకు నోటీసులు జారీ చేస్తారు. ఈవిషయమై భువనగిరి ట్రాన్స్‌కో ఏఈ సాయికృష్ణ మాట్లాడుతూ అధిక లోడ్ కారణంతో డెవలప్‌మెంట్ ఛార్జీలు పడకుండా ఉండా లంటే మీటరు సామర్థ్యాన్ని పెంచుకోవాల్సి ఉంటుందని తెలిపారు.

పెండింగ్ డీఏలను వెంటనే చెల్లించాలి



సమావేశంలో మాట్లాడుతున్న రాజశేఖర్‌రెడ్డి

నల్లగొండ టౌన్, మార్చి 28(ఆంధ్రజ్యోతి) : ఉద్యోగుల పెండింగ్ డీఏలను వెంటనే చెల్లించాలని టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రాజ శేఖర్ రెడ్డి డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని కార్యాలయంలో శుక్ర వారం నిర్వహించి సంఘం జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశం జిల్లా అధ్య క్షుడు బక్క శ్రీనివాసాచారి అధ్యక్షతన జరిగింది. సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఉపాధ్యాయుల నాలుగు పాత డీఏలు వెంటనే విడుదల చేయాలన్నారు. అలాగే ఈ-కుబేర్ లో పెండిం గ్‌లో ఉన్న బిల్లులు వెంటనే చెల్లించాలన్నారు. విశ్రాంత ఉపాధ్యాయుల అన్ని రకాల ప్రయోజనాలను వెంటనే విడుదల చేసి వారిని ఆర్థికంగా ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. సమావేశంలో సంఘం రాష్ట్ర కార్యదర్శి నాగమణి, జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమాళ్ల వెంకటేశం, జిల్లా ఉపాధ్యక్షుడు బడుగు అరుణ, నర్రా శేఖర్ రెడ్డి, జిల్లా కోశాధికారి వడ్త్యా రాజు, రాష్ట్ర కమిటీ సభ్యులు ఎడ్ల సైదులు, జి. అరు ణ, జిల్లా కార్య దర్శులు సీహెచ్ రామలింగయ్యనరసింహ, శ్రీనివాసరెడ్డి, రమాదేవి, నలప రాజు వెంకన్న, సైదులు, వేదశ్రీ, మురళయ్య పాల్గొన్నారు

10లీటర్ల సారా పట్టివేత

చండూరు రూరల్, మార్చి 28 (ఆంధ్రజ్యోతి): నల్లగొండ జిల్లా చండూరు మండలం దోనిపాముల గ్రామశివారులో వాహనాల తనిఖీలో 10లీటర్ల నాటుసారాను పోలీసులు పట్టుకున్నారు. ఎస్ఐ వెంకన్న తెలిపిన వివరాల ప్రకారం.. మర్రిగూడ మండలం దామెరభీమనపల్లి గ్రామ పరిధిలోని భీమ్లతండాకు చెందిన రమావత్ సురేష్ లెంకలపల్లి నుంచి దోనిపాముల వైపు స్కూటీపై వెళ్తున్నాడు. స్థానిక పోలీసులు తనిఖీచేయగా అతడి వద్ద 10 లీటర్ల నాటుసారా లభ్యమైంది. దీంతో సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. అదేవిధంగా మండలంలో ఎవరైనా బెల్ట్‌షాప్ నిర్వహించినా, నాటుసారా తయారుచేసినా, విక్రయించినా వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ హెచ్చరించారు.

'భూ భారతి'తో రెవెన్యూ శాఖ బలోపేతం

- రెవెన్యూ ఉద్యోగ జేఏసీ చైర్మన్ లచ్చిరెడ్డి

భువనగిరి రూరల్, మార్చి 28(ఆంధ్రజ్యోతి): భూ భారతి చట్టంతో రెవెన్యూ శాఖ బలోపేతమవుతుందని, విప్లవాత్మకమైన మార్పులు వస్తాయని రెవెన్యూ ఉద్యోగ జేఏసీ ఛైర్మన్ వి.లచ్చిరెడ్డి అన్నారు. శుక్రవారం భువనగిరిలో ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి రెవెన్యూ ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళన సమావేశం జరిగింది. టీజీఆర్ఎస్ఏ రాష్ట్ర అధ్యక్షుడు బాణాల రాంరెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర చరిత్రలోనే తొలిసారిగా 33సెలక్షన్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ల పోస్టులను సాధించుకున్నామన్నారు. గ్రామస్థాయిలో ప్రజలకు మెరుగైన సేవలందించే లక్ష్యంతో భూ భారతి అమలు కాబోతున్నదని, 10,954 గ్రామ పాలన అధికారుల నియామకం జరిగిందన్నారు. లబ్ధిదారుల సంక్షేమ అభివృద్ధి ఫలాలను అందించేందుకు రెవెన్యూ ఉద్యోగులు పారదర్శకంగా విధులు నిర్వహించాలన్నారు. భూభారతి చట్టంతో తహసీల్దార్లు, ఆర్డీవోలు, అదనపు కలెక్టర్లకు అధికారాలు లభిస్తాయన్నారు. సీసీఎల్ నుంచి గ్రామ పాలన అధికారి వరకు అధికారాలా వికేంద్రీకరణ జరుగుతుందన్నారు.

ఫ్రెండ్లీ ప్రభుత్వం

రాష్ట్రంలో రెవెన్యూ ఉద్యోగులు, ప్రజలకు ఫ్రెండ్లీ ప్రభు త్వం కొనసాగుతుందన్నారు. 317జీవో ఉద్యోగుల జీవితాలను చిన్నాభిన్నం చేసిందని, ఉద్యోగులుగా ఉన్న భార్యభర్తలు చెట్టుకు ఒకరు పుట్టకు ఒకరుగా వేర్వేరు చోట్ల పోస్టింగ్ ఇచ్చారని దీంతో భార్యాభర్తలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రస్తుతం ఇచ్చిన ప్రభుత్వ జీవో నిబంధనలకు రాష్ట్ర ప్రభుత్వం సడలింపులు ఇచ్చిందన్నారు. అలాగే వేర్వేరు జిల్లాలకు బదిలీ



రెవెన్యూ ఉద్యోగుల సంఘం సమావేశంలో ప్రసంగిస్తున్న లచ్చిరెడ్డి

అయిన ఉద్యోగులను తిరిగి సొంత జిల్లాలకు తీసుకువచ్చేందుకు కృషి చేస్తున్నామన్నారు. వీఆర్వోలు, వీఆర్ఏలను మాతృశాఖలోకి తీసుకోవడం, తహసీల్దార్లు, ఆర్డీవోలు, అదనపు కలెక్టర్లు గతంలో కోల్పోయిన అధికారాలను తిరిగి సాధించుకోవడం భూ భారతి 2025 చట్టాన్ని పునరుద్ధరించుకోవడం మంచి పరిణామమన్నారు. సమ్మేళనంలో డిప్యూటీ కలెక్టర్ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణ, టీజీ టీఏ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు ఎస్ రాములు, రమేశ్, టీజీఆర్ఎస్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు బానాల రాంరెడ్డి, భిక్షం, రవికుమార్,సుధాకర్ రావు, యాదాద్రి జిల్లా అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, కార్యదర్శి పల్లవి, హరికృష్ణారావు, భువనగిరి, చౌటుప్పల్ ఆర్డీవోలు ఎం కృష్ణారెడ్డి, శేఖర్‌రెడ్డి, ఉపేందర్‌రావు, శ్రీనివాస్, దశరథ, రాధాకృష్ణ, ఎస్డీసీ డిప్యూటీ కలెక్టర్ జగన్నాథం, టీజీటీఏ సెక్రటరీ జనరల్ పూల్ సింగ్, టీజీటీఏ మహిళా విభాగం అధ్యక్షులు పి.రాధ, టీజీటీఏ రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ చిల్ల శ్రీనివాస్, టీజీఆర్ఎస్ఏ మహిళా విభాగం అధ్యక్షురాలు సుజాత చౌహాన్, టీజీఆర్ఎస్ఏ సీసీఎల్ఏ విభాగం అధ్యక్షుడు కృష్ణ చైతన్య, టీజీటీఏ నల్లగొండ జిల్లా అధ్యక్షుడు పి. శ్రీనివాస్, జనరల్ సెక్రటరీ జీ.దశరథ, సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు ఆర్.అమీన్ సింగ్, జనరల్ సెక్రటరీ బి. రామకృష్ణారెడ్డి, యాదాద్రి, సూర్యాపేట, నల్లగొండ జిల్లా తహసీల్దార్లు, టీజీఆర్ఎస్ఏ నల్లగొండ జిల్లా అధ్యక్షుడు ఎస్. కుమార్ రెడ్డి, జనరల్ సెక్రటరీ రామకృష్ణ, సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు ఎం. రాంరెడ్డి, జనరల్ సెక్రటరీ బి.కట్లమయ్య, యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు కె. వెంకట్ రెడ్డి, జనరల్ సెక్రటరీ బి. పల్లవి తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల నిర్వహణకు సిద్ధంగా ఉండాలి

భువనగిరి (కలెక్టరేట్), మార్చి 28 (ఆంధ్రజ్యోతి): ఎన్నికలు సజావుగా నిర్వహిం చేందుకు అవసరమైన సలహాలు సూచనలు తీసుకోవాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆయన హైదరాబాద్ నుంచి ఎన్నికల చట్టాల అమలు, శాంతి భద్రతలు, ఓటరు జాబితా సవరణలపై ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. యాదాద్రి భువనగిరి జిల్లా నుంచి కలెక్టర్ ఎం. హను మంతరావు ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఈవో మాట్లా డుతూ త్వరలో జరుగబోయే ఎన్నికలు ఇదివరకు నిర్వహించిన ఎన్నికల కంటే మెరుగ్గా నిర్వహించేందుకు అన్ని వర్గాల ఓటరును భాగస్వామ్యం చేయాలని అన్నారు. సమావేశంలో సూపరింటెండెంట్ శ్రీని వాస్ రెడ్డి, డీటీ సురేష్ పాల్గొన్నారు.

నేడు 'ప్రీమియర్'లో ఎన్నికలు

యాదగిరిగుట్టరూరల్, మార్చి 28, (ఆంధ్రజ్యోతి): మండలంలోని ప్రీమియర్ ఎక్స్‌ప్లోజివ్స్ కంపెనీలో శనివారం కార్మిక సంఘం గుర్తింపు యూనియన్ ఎన్నికలకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. కంపెనీ లో మొత్తం ఓట్లు 390 ఉండగా ఉదయం 8 నుంచి 3గంటల వరకు పోలింగ్ జరు గనుంది. పలు కార్మిక సంఘాలు మూడు రోజులుగా విందులు ఇస్తూ కార్మికులను మచ్చిక చేసుకుంటున్నట్లు తెలిసింది.

తాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలి

- త్వరలో నుడాకు కొత్త మాస్టర్ ప్లాన్
- మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

రామగిరి, మార్చి 28 (ఆంధ్రజ్యోతి): వేసవిలో ఎక్కడా తాగునీటి ఎద్దడి లేకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం నల్లగొండలోని మునిసిపల్ కార్యాలయం సమావేశం మందిరంలో కలెక్టర్ ఇలా త్రిపాఠీతో కలిసి సమీక్ష నిర్వహించారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. అమృత్, యూజీడీ పనులు, విద్యుత్ సరఫరా, తాగునీటి సరఫరా, పారిశుధ్యంపై చర్చించారు. రాష్ట్రంలోనే అమృత్ పనులు నల్లగొండలోనే వేగంగా కొనసాగుతున్నాయన్నారు. పట్టణంలో 11 ట్యాంకుల నిర్మాణం పూర్తయితే నిత్యం తాగునీరు అందిస్తామన్నారు. చండూరు, హాలియా మునిసిపాలిటీల్లో యుద్ధప్రతిపాదికన అమృత్ పనులు పూర్తి చేసే చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నీలగిరిలో ప్రతి ఇంటికీ రెండు చెత్త డబ్బాలను పంపిణీ చేయాలని సూచించారు. రాష్ట్రంలోనే వరంగల్, నల్లగొండ పట్టణాలకు మాత్రమే కొత్త మాస్టర్ ప్లాన్ అమల్లోకి వచ్చిందన్నారు. త్వరలోనే నూడకు కొత్త మాస్టర్ ప్లాన్ రూపొ ందించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. మాస్టర్ ప్లాన్ ఉంటేనే ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి పనులు చేసేందుకు వీలు ఉంటుందన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

జూన్ నాటికి నల్లగొండలో రోడ్ల పనులన్నీ పూర్తి చేస్తామన్నారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.అభివృద్ధి పనులపైప్రతి వారం సమీక్ష నిర్వహిం చాలని కలెక్టర్‌కు సూచించారు.

జిల్లా కేంద్రంలోని లతీఫ్‌సాహెబ్ బ్రహ్మంగారి గుట్టకు రూ.144కోట్లతో ఘాట్ రోడ్లు నిర్మించడంతో పాటు కొత్తగా హనుమాన్ ఆలయం వరకు రోప్‌వే ఏర్పాటుకు కృషి చేస్తున్నామన్నారు. అభివృద్ధి పనులకు ఏప్రిల్ 3న శంకుస్థాపన చేస్తామని ప్రకటించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్, మునిసిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్, ప్రజారోగ్య శాఖ ఎస్ఈ వెంకటేశ్వర్లు, విద్యుత్ శాఖ ఎస్ఈ వెంకటేశ్వర్లు, మునిసిపల్ మాజీ ఛైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి అధికారులు పాల్గొన్నారు.

వచ్చే నెలలో పరికరాల పంపిణీ

- పి. శ్రవణ్ కుమార్, జేడీఏ, నల్లగొండ



ఇంటర్వ్యూ Interview

ప్రభుత్వం వ్యవసాయ యాంత్రీకరణ పరి కరాల పంపిణీకి చర్యలు తీసుకుంటోంది. అందులో భాగంగా మొదటి దశలో నల్లగొండ జిల్లాకు మంజూరు చేసిన యూనిట్లను పంపిణీ చేయడానికి అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్‌కుమార్ ఆంధ్రజ్యోతి ఇంట ర్వ్యూలో పలు వివరాలు వెల్లడించారు (ఆంధ్రజ్యోతి-నల్లగొండ)

ఆంధ్రజ్యోతి: యాంత్రీ క రణ పథకానికి సంబంధించి దరఖాస్తుల స్వీకరణ ఎప్పటి వరకు ఉంది?

జేడీఏ: ఇది నిరంతర ప్రక్రియ. నెలాఖరు వరకు దర ఖాస్తులను స్వీక రిస్తాం. యాంత్రీకరణ పథ కం కింద సబ్సిడీపై పరికరాలను అంద జేస్తాం. ఇప్పటి వరకు 50శాతం అంటే 400 దరఖాస్తులకు పైగా వచ్చాయి.

జిల్లాకు ఎన్ని యూనిట్లు, నిధులు మంజూ రయ్యాయి?

జేడీఏ: నల్లగొండ జిల్లాకు 820 యూనిట్లను మొదటి దశలో మంజూరు చేసింది. ఇందుకు రూ.1.81 కోట్లకు పైగా నిధులను కేటాయించింది.

ఎప్పుడు పంపిణీ చేస్తారు?

జేడీఏ: వచ్చే ఆర్థిక సంవత్సరం అంటే ఏప్రిల్‌లో యాంత్రీకరణ పనిముట్లను రైతులకు పంపిణీ చేస్తాం. నెలాఖ రుకు దరఖాస్తులు తీసుకుని లబ్ధిదా రులను ఎంపిక చేసి పరికరాలను అం దజేస్తాం.

ఎన్ని రకాలు అందజేస్తారు

జేడీఏ: మొత్తం 14 రకాల వ్యవసాయ యాంత్రీకరణ పరికరాలను అంద జేస్తాము. డ్రోన్, రోటోవేటర్, ట్రాక్టర్ డ్రమ్స్, పవర్ వీడర్, కట్టర్, పవర్ టిల్లర్‌తో పాటు వివిధ రకాల పనిముట్లు రైతులకు ఇవ్వాలని నిర్ణయించడం జరిగింది.

యాంత్రీకరణ పరిక రాలకు ఎంత శాతం రాయితీ ఉంది?

జేడీఏ: వ్యవసాయ యాంత్రీకరణ పరి కరాలకు 50శాతం రాయితీ ఇస్తాం. రైతులు ఎంపిక చేసుకున్న కంపెనీల పరికరాలనే అందజేస్తాం.

తాడ్వాయి పీఏసీఎస్ సీఈవో, స్టాఫ్ అసిస్టెంట్ సస్పెన్షన్

మునగాల, మార్చి 28 (ఆంధ్రజ్యోతి): మండలంలోని తాడ్వాయి పీఏసీఎస్ సీఈవో రాచకొండ నాగేంద్ర, స్టాఫ్ అసిస్టెంట్ పనస కోటయ్యను సస్పెండ్ చేసినట్లు సంఘం చైర్మన్ తొగరి సీతారాములు తెలిపారు. మండల కేంద్రంలో శుక్రవారం ఆయన మాట్లాడారు. రైతు రుణమాఫీని సీఈవో తన ఖాతాలో జమచేసుకున్నాడన్నారు. ముందస్తుగా రైతులతో విత్‌డ్రా ఓచర్‌పై సంతకాలు తీసుకుని తన ఖాతాలోకి జమ చేసుకున్నాడని, రైతు ఇచ్చిన ఎల్‌టీ లోన్ వాయిదా డబ్బులు కూడా రుణం కింద జమ చేయకుండా తన అవసరాలకు వినియోగించుకున్నాడని, సుమారు రూ.30లక్షలు అక్రమాలకు పాల్పడినట్లు తెలిపారు. సంఘంలో జరిగిన అక్రమాలను డీజీఎం ఉపేందర్‌రావు ఇటీవల వెలికితీయడంతో రూ.12లక్షలు సీఈవో చెల్లించాడని, మిగతా మొత్తం చెల్లించలేదన్నారు. రైతులు తీసుకున్న రుణం వాయిదా డబ్బు లు రూ.10లక్షలను స్టాఫ్ అసిస్టెంట్ పనస కోటయ్య సంఘంలో జమ చేయకుండా తన అవసరాలకు వినియోగించాడన్నారు. వీరిద్దరి సస్పెండ్ ఉత్తర్వులను జిల్లా అధికారులకు పంపామన్నారు.

యాదగిరీశుడికి శాస్త్రోక్తంగా నిత్యపూజలు



యాదగిరీశుడి కల్యాణోత్సవం నిర్వహిస్తున్న అర్చకులు

యాదగిరిగుట్ట, మార్చి 28(ఆంధ్రజ్యోతి) : యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామి సన్నిధిలో శుక్రవారం స్వామివారికి స్వర్ణపుష్పార్చన, అమ్మవారికి ఊంజల్ సేవోత్సవం వైభవంగా జరిపారు. ఆగమశాస్త్ర రీతిలో వేడుకలు నిర్వహించిన పూజారులు వేకువజామున సుప్రభాత సేవతో స్వయంభువులను మేల్కొలిపి పంచామృతాలు, వేదమంత్ర పఠ నాలతో అభిషేకం, తులసీదళాలు, కుంకుమతో అర్చించారు. ప్రాకార మండపంలో హోమం, నిత్యకల్యాణం సంప్రదాయరీతిలో కొనసాగాయి. సాయంత్రం ప్రధానాలయంలో కొలువుదీరిన ఆండాళ్ అమ్మవారిని దివ్య మనోహరంగా అలంకరించి సేవలో తీర్చిదిద్దారు. అమ్మవారి సేవను ఆలయ తిరువీధుల్లో ఊరేగించిన అర్చకులు ప్రాకార మండపంలోని అద్దాల మండపం ఊయలలో అధిష్టింపజేశారు. అర్చకుల వేదమంత్ర పఠనాలు, ఆస్థాన విద్వాంసులతో మంగళవాయిద్యాలు, మహిళ భక్తుల మంగళ నీరాజనాల మధ్య ఊంజల్ సేవోత్సవం నేత్రపర్వంగా సాగింది. పాతగుట్ట ఆలయంలో నిత్య పూజలు సంప్రదాయ రీతిలో కొనసాగాయి. అనుబంధ శివాలయంలో పర్వతవర్థిని రామలింగేశ్వర స్వామి వారికి నిత్యపూజలు, యాగశాలలో చండీహోమం శైవాగవ పద్ధతిలో చేపట్టారు.

శ్రీరామ నవరాత్రి ఉత్సవాలు

యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి వారి సన్నిధిలో శ్రీరామ నవరాత్రోత్సవాలు నిర్వహిస్తునట్లు ఈవో భాస్కర్‌రావు తెలిపారు. ప్రధానాయానికి అనుబంధంగా కొనసాగుతున్న శివాలయంలో ఉగాది పర్వదినం సందర్భంగా ఈ నెల 30 నుంచి వచ్చే నెల 9వరకు శ్రీరామ నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తునట్లు పేర్కొన్నారు. 5న (శనివారం) రాత్రి 8గంటలకు స్వామి వారి ఎదుర్కోళ్లోత్సవం, 6న కల్యాణమహోత్సవం, 7న పట్టాభిషేక మహోత్సవం, రాత్రి 8గంటలకు డోలోత్సవం, 8న (మంగళవారం) మధ్యాహ్నం 12గంటలకు సత్యనారాయణ స్వామి వ్రతం, 9న (బుధవారం) నిత్యపూజాదులు, కంకణ విమోచనములు నిర్వహించనున్నట్లు వివరించారు. నవరాత్రోత్సవాల సందర్భంగా నిత్య రుద్ర హోమం, ఆర్జిత సేవలు రద్దు పరిచినట్లు ఈవో తెలిపారు.

సాగర్ సమాచారం	
పూర్తిస్థాయి నీటి మట్టం	590.00 అడుగులు
టీఎంసీలు	312.0450
ప్రస్తుత నీటి మట్టం	521.60
టీఎంసీలు	151.2102
ఎడమకాల్వకు నీటి విడుదల	7.518
కుడికాల్వకు	6.041
విద్యుత్ కేంద్రం ద్వారా	నిల్
క్రస్ట్ గేట్ల ద్వారా	నిల్
ఎస్ఎల్‌బీసీ ద్వారా	1,800 క్యూసెక్కులు
వరద కాల్వ ద్వారా	300 క్యూసెక్కులు
ఇన్‌ఫ్లో	నిల్
అవుట్‌ఫ్లో	15,659

పులిచింతల ప్రాజెక్టు	
పూర్తిస్థాయి నీటి నిల్వ	45.77 టీఎంసీలు
ప్రస్తుత నీటి నిల్వ	33.66 టీఎంసీలు
ఇన్‌ఫ్లో	300 క్యూసెక్కులు
అవుట్‌ఫ్లో	300 క్యూసెక్కులు
ఎన్ని గేట్ల ద్వారా	నిల్

మూసీ నీటిమట్టం	
పూర్తిస్థాయి నీటి మట్టం	645 అడుగులు
టీఎంసీలు	4.46
ప్రస్తుత నీటి మట్టం	625.20 అడుగులు
టీఎంసీలు	0.86
కాల్వలకు విడుదల	430.64 క్యూసెక్కులు
ఇన్‌ఫ్లో	నిల్
అవుట్‌ఫ్లో	510.84క్యూసెక్కులు

ఎన్నికల హామీల అమలుకు కృషి

- ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్‌రెడ్డి

నల్లగొండ టౌన్, మార్చి 28 (ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయులకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేర్చేందుకు కృషి చేస్తానని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం పీఆర్టీయూ టీఎస్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఉపాధ్యాయుల గొంతును శాసనమండలిలో వినిపిస్తానని, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. విద్యారంగ అభివృద్ధిలో ముందుంటానని అన్నారు. తనకు ఓట్లు వేసి గెలిపించిన ఉపాధ్యాయులకు, అధ్యాపకులకు, తన గెలుపు కోసం కృషి చేసిన ప్రతీ ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్సీ శ్రీపాల్‌రెడ్డిని సంఘం రాష్ట్ర, జిల్లా, మండలాల బాధ్యులు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించి 500 మంది మహిళా ఉపాధ్యాయులను ఎమ్మెల్సీ శ్రీపాల్‌రెడ్డి సన్మానించారు. ముస్లిం ఉపాధ్యాయులకు ఇఫ్తార్ విందు ఇచ్చారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గుండు లక్ష్మణ్, నాయకులు పులగం దామోదర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, డీవీఎస్.వ



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ శ్రీపాల్‌రెడ్డి

ణికుమార్, మేకల జానారెడ్డి, సోమిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, సుంకరి భిక్షంగౌడ్, కిరణ్‌కుమార్, కాలం నారాయణరెడ్డి, అద్దంకి సునీల్, తీగల శంకరయ్య, వీరమల్ల శ్రీనివాస్‌గౌడ్, కడారి కృష్ణ, బత్తుల భాస్కర్, బొడ్డు నాగయ్య, రవిశంకర్, లక్ష్మీనరసయ్య, అబ్బగోని నాగయ్య, శ్రీవిద్య, సువర్ణ, పద్మ, విమల, తదితరులు పాల్గొన్నారు.

బీబీనగర్ ఎయిమ్స్‌లో వెన్నెముక ఎండోస్కోపీ సేవలు

బీబీనగర్, మార్చి 28 (ఆంధ్రజ్యోతి): యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్‌లోని అఖిల భారత వైద్య విజ్ఞాన సంస్థ (ఎయిమ్స్)లో వెన్నెముక ఎండోస్కోపిక్ సేవలు అందుబాటులోకి వచ్చాయి. ఆర్థోపెడిక్ విభాగంలో అత్యాధునిక వసతి సౌకర్యాలతో ఏర్పాటుచేసిన ఎండోస్కోపిక్ సేవలను డైరెక్టర్ వికాస్ భాటియా శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాటా డుతూ అత్యాధునిక వెన్నెముక ఎండోస్కోపిక్ సేవలను ప్రారం భించడం ద్వారా రోగుల్లో మరింత భరోసా పెరుగుతుందన్నారు. ఆర్థోపెడిక్ విభాగంలో ప్రపంచ స్థాయి చికిత్సలను అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. నాణ్యతాప్రమాణాలతో కూడిన సులభతరమైన, సరళమైన ఎండోస్కోపిక్ సేవలు అందుబాటులోకి రావడంతో వెన్నెముక, ఇతరత్రా సమస్యలతో బాధపడుతున్న రోగులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందన్నారు. ఆర్థోపెడిక్ విభాగం అధిపతి డాక్టర్ లక్కిరెడ్డి మహేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ తమ విభాగం వెన్నెముక సంరక్షణలో కొత్త ప్రమాణాలకు శ్రీకారం చుట్టడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎయిమ్స్ కన్సల్టెంట్ స్పైయిన్ సర్జన్ డాక్టర్ సయ్యద్ ఇష్తికర్ పాల్గొన్నారు.



ఎండోస్కోపీ చికిత్సను నిర్వహిస్తున్న వైద్యులు

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నల్లగొండ టౌన్,మార్చి 28(ఆంధ్రజ్యోతి): 11 కేవీ సబ్‌స్టేషన్‌లో మరమ్మతు కారణంగా శనివారం ఉదయం 9 నుంచి 11 గంటల వరకు పట్టణంలోని విద్యుత్ సరఫరాను నిలిపివేయనున్నట్లు ఏడీఈ వేణుగోపాలాచార్యులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ ఆస్పత్రి, సతీష్‌నగర్, అన్సారి కాలనీ, డాక్టర్ కాలనీలో సరఫరా ఉండదని పేర్కొన్నారు.విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

మర్రిగూడ, మార్చి 28 (ఆంధ్రజ్యోతి): పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని మండల ప్రత్యేకాధికారి, ఆర్‌డబ్ల్యూఎస్‌ఏఈ వెంకటేశ్వర్లు సూచించారు. మండలంలోని రాంరెడ్డిపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో శుక్రవారం మధ్యాహ్న భోజన పథకాన్ని ఆయన పరిశీలించారు. ఆయన వెంట ఉపాధ్యాయులు అంజయ్య, పలువురు ఉన్నార

నిరుపేద కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ భరోసా



చెక్కులు అందజేస్తున్న మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి

చిట్యాలరూరల్, మార్చి 28 (ఆంధ్రజ్యోతి): నిరుపేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఆర్థిక భరోసా కల్పిస్తుందని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి అన్నారు. చిట్యాల మండలం ఉరు మడ్లలో శుక్రవారం అయితరాజు లింగమ్మకు రూ. 15వేలు, సాగర్ల ఆండాలుకు రూ. 19వేలు, బెలిజ శంకరయ్యకు రూ. 30వేలు సీఎం సహాయ నిధి నుంచి మంజూరయ్యాయి. సంబంధిత చెక్కును తన నివాసంలో లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో కోనేటి యాదగిరి, చెరుకు సైదులు, పోలగోని స్వామి, మర్రి రమేష్, గుత్తా రవీందర్‌రెడ్డి, అనంతుల శంకర్, పోలగోని శ్రీశైలం పాల్గొన్నారు.

అయోడిన్‌పై అవగాహన కలిగి ఉండాలి



అయోడిన్ సదస్సులో పాల్గొన్న విద్యార్థులు, ప్రతినిధులు

నల్లగొండ టౌన్, మార్చి 28 (ఆంధ్రజ్యోతి): అయోడిన్ అవశ్యకతపై అవగాహన కలిగి ఉండాలని ఇనిస్టిట్యూట్ ఫర్ గోబర్ డెవలప్‌మెంట్ ప్రతినిధులు సూచించారు పోషణ్ మేళా కార్యక్రమంలో భాగంగా ఇనిస్టిట్యూట్ ఫర్ గోబర్ డెవలప్‌మెంట్ ఆధ్వర్యంలో శుక్రవారం సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలలో విద్యార్థులకు అయోడిన్ అవశ్యకతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అయోడిన్, పోషకాహారంపై ఆరోగ్యస్టాల్స్‌ను ఏర్పాటు చేసి సామాజిక, వయోజన, మహిళలు, కౌమర బాల బాలికలకు అయోడిన్ ఉపయోగాలు, బల వర్ధకమైన ఆహారపు అలవాట్లపై వివిధ ఆటలపోటీలు నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో హెచ్ఎం సునీత, ఉపాధ్యాయులు, ఇనిస్టిట్యూట్ ఫర్ గోబర్ డెవలప్‌మెంట్ సిబ్బంది సురేష్, మనోహర్, వెంకన్న, అనురాధ పాల్గొన్నారు.

హామీలను విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం

చండూరు రూరల్, మార్చి28(ఆంధ్రజ్యోతి) : అధికార కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, హామీలను విస్మరించిందని బీజేపీ మండలాధ్యక్షుడు ముదిగొండ ఆంజనేయులు అన్నారు. మండలంలోని ఇడికూడ గ్రామంలో పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రభుత్వ పథకాలకు దరఖాస్తు చేసుకొని లబ్ధి పొందని వారి వివరాలను దరఖాస్తును స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆరుగ్యారెంటీల అమలులో పూర్తిగా విఫలమైందన్నారు. కార్యక్రమంలో పార్టీ అసెంబ్లీ కో కన్వీనర్ కాసాల జనార్దన్‌రెడ్డి, సీనియర్ నాయకులు బొబ్బల మురళీమనోహర్‌రెడ్డి, బీజేవైఎం రాష్ట్ర నాయకులు పిన్నింటి నరేందర్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు జెట్టి యాదయ్య, బూత్ అధ్యక్షుడు నాంపల్లి శేఖర్, నాయకులు పులిజాల రవీందర్, వెంకన్న, నర్సింహ పాల్గొన్నారు.

ధాన్యాన్ని ఆరబెట్టి తేవాలి : ఆర్డీవో



ఆరబోసిన ధాన్యాన్ని పరిశీలించి సిబ్బందితో మాట్లాడుతున్న ఆర్డీవో

శాలిగౌరారం, మార్చి 28 (ఆంధ్రజ్యోతి): ఆరబెట్టిన తరువాత ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు కేంద్రాలకు తీసుకవచ్చి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని నల్లగొండ ఆర్డీవో యానాల అశోక్ రెడ్డి కోరారు. శాలిగౌరారం వ్యవసాయ మార్కెట్ యార్డును శుక్రవారం ఆయన సందర్శించారు. రైతులు వరికోతల సమయంలో పలు జాగ్రత్తలు పాటించాలన్నారు. వరిపంట కోతకు వచ్చిన తరువాత కోసి కోత మిషన్ ద్వారా తాలు, చెత్త రాకుండాధాన్యాన్ని ఆరబెట్టి ఎండిన తరువాత మార్కెట్‌కు తీసుకరావాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ పి.యాదగిరి, సింగిల్ విండో సీఈవో నిమ్మల ఆంజనేయులు, మార్కెట్ సిబ్బంది, రైతులు ఉన్నారు.

ఇఫ్తార్ విందులతో ఐక్యత పెంపు



ఇఫ్తార్ విందులో పాల్గొన్న శ్రీనివాస్‌గౌడ్

కనగల్, మార్చి 28(ఆంధ్రజ్యోతి): ఇఫ్తార్ విందులు ఐక్యతను పెంపొందిస్తాయని మాజీ జడ్పీటీసీ నర్సింగ్ శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. మండలంలోని ఇస్లాంనగర్‌లో ముస్లింలకు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా ముస్లింలకు రంజాన్‌శుభాకాంక్షలు తెలిపారు కార్యక్రమంలో ఆర్‌టీపీ సభ్యుడు రాజురెడ్డి, నాయకులు గోలి జగాల్‌రెడ్డి, వెంకన్న, వెంకట్‌రెడ్డి తదితరులున్నారు.

● తిప్పర్తి : రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో మండలంలోని కాశీవారిగూడెం గ్రామంలో ముస్లింలకు అధికారులు శుక్రవారం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో తిప్పర్తి తహసీల్దార్ పరశురాం, ఎంపీడీవో ఎ.వెంకటేశ్వర్‌రెడ్డి, నాయకులు డీసీసీబీ డైరెక్టర్ పాశం సంపత్‌రెడ్డి, చింతకుంట్ల రవీందర్‌రెడ్డి, ఎస్‌కే. అబ్దుల్ రహీం, గ్రామస్థులు లతీఫ్, ఎస్‌కే అలీ, మహమూద్, పాషా, ఇమామ్, కిన్నెర అంజి, వాడాల జానయ్య పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాల ఏర్పాటు కలేనా ?

● ఉన్నత విద్యకు దూరమవుతున్న నాంపల్లి ప్రాంత విద్యార్థులు ● కళాశాల ఏర్పాటు చేయాలని వేడుకోలు



నాంపల్లిలో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థి సంఘాలు (ఫైల్)

నాంపల్లి, మార్చి 27(ఆంధ్రజ్యోతి): మండలంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల లేకపోవడం వల్ల గ్రామీణ ప్రాంత విద్యార్థులు విద్యకు దూరం అవుతున్నారు. మండలంలో 32 గ్రామ పంచాయతీలు ఉండగా మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల, మోడల్ స్కూల్, కస్తూర్బా పాఠశాలలో విద్యార్థులకు మొదటి, రెండో సంవత్సరంలో కలుపుకొని ప్రతి సంవత్సరం 515 మంది విద్యార్థులు ఇంటర్ చదువుతున్నారు.ఈ కళాశాలల్లో మండలానికి చెందిన విద్యార్థులు మాత్రమే కాకుండా మర్రిగూడ, గుర్రంపోడు మండలాలకు చెందిన విద్యార్థులు ఇంటర్మీడియట్ విద్యను అభ్యసిస్తున్నారు. ఇంటర్ పూర్తయిన తర్వాత డిగ్రీ లేదా ఉన్నత చదువుల కోసం వేరే ప్రాంతానికి వెళ్లవలసి వస్తుంది. డిగ్రీ చదవాలంటే విద్యార్థులు దేవరకొండ, నల్లగొండ, హైదరాబాద్ వంటి నగరాలకు వెళ్లి చదువుకోవాల్సి వస్తుంది. గ్రామీణ ప్రాంతాల్లో ఉండే విద్యార్థులు కావడంతో వారి తల్లిదండ్రులు పెద్దగా చదువుకోకపోవడం విద్యార్థులను దూర ప్రాంతాలకు పంపడంలో ఇష్టం చూపించడం లేదు. ఒకవేళ పంపించిన అక్కడ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సీటు రాక పోవడం, ప్రైవేట్ కళాశాల్లో ఫీజులు కట్టలేక, ప్రభుత్వ హాస్టల్‌లో సీటు లభించకపోతే అధిక ఫీజులు చెల్లించలేక అర్థాంతరంగా మధ్యలో చదువులు ఆగిపోతున్నాయి. ఒకవేళ నాంపల్లి నుంచి నల్లగొండ, దేవరకొండ ఇతర ప్రాంతాలకు రోజు ఇంటికి వచ్చి పోయి చదువుకుందాం అనుకుంటే మండల కేంద్రం నుంచి బస్ సౌకర్యాలు అంతంతా మాత్రమే ఉంటే బస్ ముఖం ఎరుగని గ్రామాలు ఎన్నో. నాంపల్లికి వచ్చి చదువుకునే విద్యార్థులు వాళ్ల గ్రామాల నుంచి బస్‌లు లేకపోవడంతో ఆటోలో కళాశాలకు, పాఠశాలకు వస్తున్నారు. మండల విద్యార్థులు డిగ్రీ విద్యకు దగ్గర చేయాలంటే ప్రభుత్వ విద్యార్థుల భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకొని మండల కేంద్రంలో డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయాలి.

అమ్మాయిలు విద్యకు దూరం..

నాంపల్లిలో డిగ్రీ కళాశాల లేకపోవడంతో అమ్మాయిలు ఉన్నత విద్యకు దూరం అవుతున్నారు. కూలీ పనులు మీద ఆధారపడే తల్లిదండ్రులు ఒంటరిగా ఎట్లా చదువుకుంటుందో అని భయంతో దూరం పంపించడం లేదు. దగ్గరలో డిగ్రీ కళాశాల లేకపోవడంతో ఇంటర్ పూర్తి కాగానే పొలం పనులకు, చిన్న వయసులో పెళ్లిలు చేస్తున్నారు.

అమ్మాయిలు విద్యకు దూరం అయ్యే అవకాశం ఉంది



మండలకేంద్రంలో డిగ్రీ కళాశాల లేకపోవడంతో అమ్మాయిలు ఉన్నత విద్యకు దూరమయ్యే అవకాశం ఉంది. నాంపల్లిలో డిగ్రీ కళాశాల లేకపోవడంతో దూరం పంపించి చదివించాలంటే వాళ్లకు ఉన్న భయంతో, ఆర్థిక ఇబ్బందులు ఉంటాయి. ప్రభుత్వం స్పందించి బస్ సౌకర్యంతో పాటు డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయాలి. -పచ్చిపాల శివాని, మల్లపురాజుపల్లి

కళాశాల ఏర్పాటు చేస్తే ఇబ్బందులు తొలగిపోతాయి



ఇంటర్ రెండో సంవత్సరం పూర్తైంది. డిగ్రీ చదువుకోవాలంటే నల్లగొండ, హైదరాబాద్‌కి పోయి చదువుకోవాలి అంటే ఇబ్బందులు పడాల్సివస్తుంది. దేవరకొండకు రోజు వచ్చి పోయి చదువుకోవాలంటే బస్సులు సమయానికి ఉండవు. నాంపల్లిలో డిగ్రీ కాలేజీ ఉంటే చదువుకునేందుకు ఇబ్బందులు తొలుగుతాయి. - ఎం సంతోష్, నాంపల్లి

వంద శాతం మొక్కలు బతకాలి : ఎంపీడీవో

చండూరు రూరల్, మార్చి28 (ఆంధ్రజ్యోతి): గ్రామాల్లోని నర్సరీల్లో పెంచుతున్న మొక్కలు వందశాతం బతకాలని, అందుకు తగిన చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో బండారు యాదగిరి పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. మండలంలోని నెర్మట గ్రామం లో నర్సరీని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎండ తీవ్రత ఎక్కువవుతున్నందున మొక్కలపై ప్రత్యేక శ్రద్ధ చూపించాలన్నారు. అలాగే కొండాపురంలో ఏర్పాటు చేసిన కంపోస్టు షెడ్డును ఆయన పరిశీలించారు. అధికారులకు పలు సూచనలు చేశారు. ఆయన వెంట ఎంపీవో మాధవరెడ్డి, పంచాయతీ కార్యదర్శి, సిబ్బంది ఉన్నారు.

డీడీఎన్ అర్చక సంఘం కన్వీనర్‌గా జానకీరామశర్మ



నార్కట్‌పల్లి, మార్చి 28 (ఆంధ్రజ్యోతి): ధూపదీప నైవేద్య (డీడీఎన్) అర్చక సంఘం మండల కన్వీనర్‌గా స్థానిక ప్రసన్నాంజనేయ స్వామి ఆలయ ప్రధానార్చకుడు గుండేపూడి జానకీరామశర్మ నియామకమయ్యారు. ఈ మేరకు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దౌలాతాబాద్ వాసుదేవశర్మ నియమించారు. ఈ సందర్భంగా జానకీరామశర్మ మాట్లాడుతూ మండలంలోని ఆలయాల సంరక్షణ, అర్చకుల సంక్షేమానికి కృషిని చేస్తానన్నారు.

కాంగ్రెస్‌తోనే గ్రామాల సమగ్రాభివృద్ధి

● నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ● చిట్యాల మండలంలో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన



వట్టిమర్తిలో సీసీరోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే వేముల వీరేశం, పక్కన గుత్తా అమిత్‌రెడ్డి

చిట్యాలరూరల్, మార్చి 28 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పాలనలోనే గ్రామాల సమగ్ర అభివృద్ధి సాధ్యమని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. మండలంలోని వట్టిమర్తిలో రూ.11లక్షలు, నేరడ గ్రామ పరిధిలోని గొల్లోని బావిలో రూ. 10లక్షల నిర్మించనున్న సీసీరోడ్డు నిర్మాణ పనులకు శుక్రవారం ఆయన శంకుస్థాపన చేశారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులతో ఎమ్మెల్యే మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత నిస్తుందన్నారు. గ్రామాల్లో చేపట్టే అభివృద్ధి పనుల్లో ప్రజలందరూ భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో డెయిరీ డెవలప్‌మెంట్ రాష్ట్ర చైర్మన్ గుత్తా అమిత్‌రెడ్డి, తహసీల్దార్ కృష్ణ, ఎంపీడీఓ జయలక్ష్మి డీసీసీబీ వైస్‌చైర్మన్ ఏసిరెడ్డి దయాకర్ రెడ్డి, చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ నర్రా వినోదామోహన్‌రెడ్డి, ఏనుగు రఘుమారెడ్డి, కాటం వెంకటేశం, గుడిపాటి లక్ష్మీనర్సింహ, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు ఉగాది శుభాకాంక్షలు

నార్కట్‌పల్లి : నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశానికి మండలానికి చెందిన అర్చకులు శుక్రవారం ఉగాది శుభకాంక్షలు తెలిపారు. నకిరేకల్‌లోని ఎమ్మెల్యే నివాసానికి వెళ్లిన అర్చకులు ఆయనకు ఆశీర్వచనం చేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ధూపదీప నైవేద్య అర్చక సంఘం మండల కన్వీనర్ గుండేపూడి జానకీరామశర్మ, సహాయ అర్చకులు ఉత్తరాపల్లి నర్సింహ్మాచార్యులు, భీష్మాచారి, లక్ష్మయ్య, విక్రమ్ శర్మ, రామ్మూర్తి, చక్రయ్య, రవి, భరత్, రఘునందన్, శేషతల్పసాయి ఉన్నారు.

అర్హులందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలి : సీపీఐ



కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తున్న సీపీఐ నాయకులు

నల్లగొండ టౌన్, మార్చి 28 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలో అర్హులైన నిరుపేదలందరికీ ఇళ్ల స్థలా లు ఇవ్వాలని సీపీఐ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి పబ్బు వీరస్వా మి మాట్లాడుతూ పట్టణంలోని నిరుపేదలంతా అనేశ్వరమ్మగుట్ట చుట్టూ గల ప్రభుత్వ భూమి లో గుడిసెలు వేసుకొని నివాసముంటున్నారని వారికి ఇంటిస్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం ఆర్డీవో వై.అశోక్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో షేక్ మదార్, వి.లెనిన్, కౌస ల్య, చింత ధనలక్ష్మి, పులిగిల్ల లక్ష్మీ, రేపాక ప్రయాంక, ఎస్, వీరయ్య, డి. కోటేష్‌నేత, పద్మ, మాదవి, హైమావతి, విజయకుమారి, మేడి సంగీత, బుర్రి రేణుక, సుజాత పాల్గొన్నారు.

పగడాల ప్రవీణ్ మృతిపై విచారణ జరపాలి

శాలిగౌరారం, మార్చి28(ఆంధ్రజ్యోతి):పాస్టర్ డాక్టర్ పగడాల ప్రవీణ్ మృతిపై సమగ్ర విచారణ జరిపించాలని పాస్టర్స్ ఫెలోషిప్ శాలిగౌరారం మండలాధ్యక్షుడు బోడ ఇజ్రాయిల్ డిమాండ్ చేశారు. పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో శాలిగౌరారంలో శుక్రవారం నిరసన ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షుడు గాజుల రమేష్, ప్రధాన కార్యదర్శి కట్టగూరి లాజర్, సహాయ కార్యదర్శి మొలుగురి అంబేడ్కర్, గౌరవ సలహాదారుడు జి.ఆశీర్వాదం, టీ.సీమోన్, సీహెచ్. డేవిడ్, సభ్యులు ఏసు పాదం, వివిధ గ్రామాల నుంచి క్రైస్తవ సంఘాల పెద్దలు హాజరై నిరసన వ్యక్తం చేశారు.

జూనియర్ లెక్చరర్ ఉద్యోగానికి ప్రవీణ్‌రెడ్డి ఎంపిక



నార్కట్‌పల్లి, మార్చి 28 (ఆంధ్రజ్యోతి): నార్కట్‌పల్లికి చెందిన యువకవి, రచయిత, తెలుగు సాహిత్య పరిశోధకుడు డాక్టర్ నర్రా ప్రవీణ్‌రెడ్డి జూనియర్ లెక్చరర్‌గా ఎంపికయ్యారు. 2022 లో టీఎస్‌పీఎస్‌సీ నిర్వహించిన పరీక్షల్లో ప్రతిభ కనబర్చడంతో నాగర్ కర్నూల్ జిల్లా తాడూరు జూనియర్ కాలేజీలో జేఎల్‌గా అతడికి పోస్టింగ్ ఇచ్చారు. ఉస్మానియా యూనివర్సిటీలో పీజీ చేసి గోల్డ్‌మెడల్ సాధించాడు. అనంతరం ఓయూ ప్రొఫెసర్ డాక్టర్ ఎస్.రఘు పర్య వేక్షణలో డాక్టరేట్ పొందారు. ప్రవీణ్‌రెడ్డి ప్రభుత్వ లెక్చరర్‌గా ఉద్యోగం రావడం పట్ల పద్మశ్రీ అవార్డు గ్రహీత మధురకవి కూరెళ్ల విఠలాచార్య, తెలంగాణ సాహిత్య అకాడమీ తొలి అధ్యక్షుడు డాక్టర్ నందినిసిద్ధారెడ్డి, ఎంపీ గోనారెడ్డి, డిప్యూటీ కలెక్టర్ ఏనుగు నరసింహారెడ్డి, బన్న అయిలయ్య, ఆనందాచారి అభినందనలు తెలిపారు.

చల్మెడలో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన

మునుగోడు రూరల్, మార్చి 28 (ఆంధ్రజ్యోతి): మండలంలోని చల్మెడ గ్రామంలో ఎన్ఆర్‌జీఎస్ నిధులు రూ.5లక్షలతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులు శుక్రవారం ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకుడు వేంరెడ్డి జితేందర్‌రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో నియోజకవర్గంలోని గ్రామాలు అభివృద్ధి బాటలో పయనిస్తున్నాయన్నారు కార్యక్రమంలో కొంక శంకర్, నరసింహ, బాతరాజు సత్తయ్య, చంద్రయ్య ఉన్నారు.

అంబారిపేట రోడ్డు మరమ్మతుకు నిధులు మంజూరు

శాలిగౌరారం, మార్చి 28(ఆంధ్రజ్యోతి) మండలంలోని ఉట్కూరు నుంచి వయా బండమీదిగూడెం మీదుగా అంబారిపేట వరకు ఉన్న 6 కిలోమీటర్ల రోడ్డు మరమ్మతు కోసం రూ. 1.20 కోట్లు మంజూరైనట్లు కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు అన్నెబోయిన సుధాకర్ తెలిపారు. భువనగిరి ఎంపీ కిరణ్ కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే మందుల సామేల్ నిధులు మంజూరు చేశారని సుధాకర్ పేర్కొన్నారు.

నేడు నార్కట్‌పల్లిలో ఉగాది ఉత్సవం

నార్కట్‌పల్లి, మార్చి 28 (ఆంధ్రజ్యోతి):ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో శనివారం స్థానిక చేతన పాఠశాలలో సాయంత్రం ఉగాది ఉత్సవం నిర్వహిస్తున్నట్లు శాఖ కార్యదర్శి నడింపల్లి లింగస్వామి శుక్రవా రం ఒక ప్రకటనలో తెలిపారు. విజయ వంతం చేయాలని ఆయన కోరారు.

యాసంగి ధాన్యం కొనుగోళ్లకు కేతేపల్లిలో 13 కేంద్రాలు

కేతేపల్లి, మార్చి 28(ఆంధ్రజ్యోతి) యాసంగి ధాన్యం కొనుగోళ్లకు కేతేపల్లి మండలంలో 13కేంద్రాల ఏర్పాటుకు అధికారులు నిర్ణయించారు. మూసీ, ఏఎమ్మార్పీ ఆయకట్టుతో పాటు బావులు, బోర్ల నీటి సాయంతో మండలంలో దాదాపు 22వేల ఎకరాల్లో రైతులు వరి సాగు చేశారు. సాగుబడి మేరకు 4.60 లక్షల క్వింటాళ్ల ధాన్యం దిగుబడులు వస్తాయని అధికారులు అంచనా వేశారు. ఆ మేరకు వివిధ గ్రామాల్లో కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు నిర్ణయించారు.

ఏఏ గ్రామాల్లో అంటే..

మండలంలోని 16గ్రామ పంచాయతీలకు 9 గ్రామాల్లో పీఏసీఎస్, 2గ్రామాల్లో డీసీఎంఎస్, మరో 2 గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయనున్నారు. చీకటిగూడెం, ఇనుపాముల, కొండకిందిగూడెం, చెరుకుపల్లి, తుంగతుర్తి, భీమారం, కొప్పోలు, కొత్తపేట, కొర్లపహాడ్ గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలను పీఏసీఎస్ ఏర్పాటు చేయనుంది. అలాగే కాసనగోడు, ఇప్పలగూడెం గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలను డీసీఎంఎస్ నిర్వహించనుంది. ఇక గుడివాడ, బొప్పారం గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుకానున్నాయి.

ఆయా గ్రామాల్లో ఇప్పటికిప్పుడు కేంద్రాల ఏర్పాటుకు పీఏసీఎస్, డీసీఎంఎస్, ఐకేపీలు సిద్ధంగా ఉన్నప్పటికీ వరి కోతలు నామమాత్రంగా సాగుతుండడం, వరికోసిన రైతులు తమ ధాన్యాన్ని నేరుగా మిల్లర్లకు విక్రయిస్తుండడంతో కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు మరో వారం రోజులు పట్టేపరిస్థితి నెలకొంది. ఈ క్రమంలో గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేం ద్రాలు ప్రారంభమయ్యేలోపు దాదాపు 30శాతం మేర వరి ధాన్యం మిల్లర్ల వద్ద నేరుగా రైతులు విక్రయించుకునే వీలుందని భావిస్తున్నారు.

పశువుల సంత వేలం

నార్కట్‌పల్లి, మార్చి 28 (ఆంధ్రజ్యోతి): నార్కట్‌పల్లి గ్రామ పంచాయతీ పశువుల సంత వేలం రూ .51 లక్ష లు పలికింది. ఏడాది కాలపరిమితికి పశువుల సంత, తైబజార్‌లకు శుక్రవారం గ్రామ పంచాయతీ కార్యా లయం ఆవరణలో బహిరంగ వేలం నిర్వహించారు. మొత్తం 6 గురు వేలందారులు పాల్గొనగా నార్కట్‌పల్లి పట్టణానికి చెందిన దూదిమెట్ల శ్రీనివాస్ రూ.51 లక్ష లకు అత్యధిక వేలం పాట పాడి పశువుల సంత వేలం హక్కును కైవసం చేసుకున్నాడు. గత వేలంతో పోల్చితే రూ.5లక్షల అదనపు ఆదాయం సమకూరింది. అదే విధ ంగా తైబజార్‌ను వడ్డేపల్లి నాగరాజు రూ. 2.17, 000లకు వేలం హక్కులను పొందాడు. గతేడాదికన్నా రూ.57,000లు ధికంగా వచ్చాయి. ఎంపీవో సుధాకర్ సమక్షంలో నిర్వహించిన వేలం పాటలో పంచాయతీ కార్యదర్శి సుభాన్, పట్టణ వాసులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ

మర్రిగూడ, మార్చి 28 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మేటిచందాపురం గ్రామంలో డా.బీఆర్. అంబేడ్కర్, జ్యోతిరావుపూలే విగ్రహాల ఏర్పాటుకు నామాపురం మాజీ జడ్పీటీసీ సరితానగేష్ శుక్రవారం భూమి పూజ చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ వీరు బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన మహనీయులన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు చెరుకు లింగంగౌడ్, అశోక్ గౌడ్, లపంగి బిక్షం, అబ్బయ్య, లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శిగా రామచంద్రం



రామచంద్రం

మునుగోడు రూరల్, మార్చి 28 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కచలాపురం గ్రామానికి చెందిన సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు గురజ రామచంద్రం రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శిగా నియమితులయ్యారు. నిజామాబాద్‌లో మూడు రోజులుగా జరిగిన సంఘం రాష్ట్ర మూడవ సభలో రామచంద్రాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రామచంద్రం మాట్లాడుతూ రాష్ట్ర రైతుల పక్షాన వారి సంక్షేమానికి, అభ్యున్నతికి, హక్కుల కోసం పోరాడుతానన్నారు. తన నియామకానికి సహకరించిన సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

బస్సు మళ్లించాలని వినతి

నార్కట్‌పల్లి, మార్చి 28 (ఆంధ్రజ్యోతి): నార్కట్‌పల్లి నుంచి మునుగోడుకు నడుస్తున్న బస్సును వయా చిన్ననారాయణపురం మీదగా మళ్లించాలని కొండపాకగూడెం, చౌడంపల్లి గ్రామస్తులు నార్కట్‌పల్లి డిపో సూపర్‌వైజర్ ట్రాఫిక్ ఇన్‌చార్జి ఎంవీ.చారికి శుక్రవారం వినతిపత్రం అందజేశారు. చిన్ననారాయణపురం శివారులో ఇటీవల ప్రాచుర్యంలోకి వచ్చిన స్వయంభు శంభులింగేశ్వరస్వామి ఆలయానికి భక్తుల సంఖ్య పెరిగినందున బస్సుసౌకర్యం కల్పించాలన్నారు. కార్యక్రమంలో శిగ విష్ణు, దామెర ఉదయ్‌కుమార్, పులిజాల నర్సింగ్, మామిడి సుధాకర్ రెడ్డి, దాసరి శివరాజ్, దూడల సైదులు, మల్లారెడ్డి, సందీప్‌రెడ్డి, పీ.వెంకట్‌రెడ్డి ఉన్నారు.

పద్మ సేవలను ఆదర్శంగా తీసుకోవాలి

శాలిగౌరారం, మార్చి 28 (ఆంధ్రజ్యోతి): శాలిగౌరారం ఎంపీవోగా పనిచేసిన అల్లూరి పద్మ సేవలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని తహసీల్దార్ యాదగిరి అన్నారు. ఎంపీవో పద్మ పదవీవిరమణ అభినందన సభ ఎంపీడీవో గార్లపాటి జ్యోతిలక్ష్మి అధ్యక్షతన రైతువేదికలో శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా తహసీల్దార్ యాదగిరి మాట్లాడుతూ పద్మ అంకిత భావంతో విధినిర్వహణలో విసుగుచెందకుండా ప్రజలకు ఎంతో సేవలందించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో శాలిగౌరారం, తిరుమలగిరి ఎంపీడీవోలు జ్యోతిలక్ష్మి, లాజర్, శాలిగౌరారం ఎంఈవో మందుల సైదులు, డిప్యూటీ తహసీల్దార్ వరప్రసాద్, నార్కట్‌పల్లి, కేతేపల్లి ఎంపీవోలు సుధాకర్, నాగలక్ష్మి, పీఆర్‌ఏఈ భరత్ చంద్ర, మండల వ్యవసాయశాఖ అధికారి సౌమ్య శృతి, ఏపీవో జంగమ్మ, మనిమద్దె జడ్పీ స్కూల్ తెలుగు పండిట్ మారోజు వెంకటచారి పాల్గొని ఘనంగా సన్మానించారు.

శివలీలారెడ్డికి లయన్ అవార్డు

కనగల్, మార్చి 28 (ఆంధ్రజ్యోతి) : సామాజిక సేవా కార్యకర్త, ఆర్ఎంపీ డాక్టర్ కంబాల శివలీలారెడ్డికి శ్రీవిఘ్నేశ్వర ఆర్ట్స్ సొసైటీ లయన్ అవార్డును ప్రకటించింది. శనివారం హైదరాబాద్ తెలుగు యూనివర్సిటీలో జరిగే కార్యక్రమంలో అవార్డును ప్రదానం చేయనున్నారు. అవార్డు ప్రకటించడం సంతోషంగా ఉందని శివలీలారెడ్డి తెలిపారు.

హామీల అమలులో కాంగ్రెస్ విఫలం


నాంపల్లి, మార్చి 28 (ఆంధ్రజ్యోతి):కాంగ్రెస్ పార్టీ హామీలను అమలుచేయడంలో కాంగ్రెస్ పార్టీ ఘోరంగా విఫలమైందని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు సోమ నరసింహ అన్నారు. శుక్రవారం ఆరుగ్యారంటీలకు అర్హుల నుంచి గట్లమల్లేపల్లి గ్రామంలో దరఖాస్తులు తీసుకున్నారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు దాచపల్లి నర్సింహ, బూత్ అధ్యక్షుడు నాంపల్లి శంకర్, మారేపాకుల అంజి, జగన్ పాల్గొన్నారు.

శ్రీమహాలక్ష్మీదేవిగా ఎల్లమ్మతల్లి



కనగల్, మార్చి 28 (ఆంధ్రజ్యోతి): మండలంలోని దర్వేశిపురం స్టేజీ వద్ద ఉన్న శ్రీరేణుకా ఎల్లమ్మ దేవాలయంలో అమ్మవారు శుక్రవారం భక్తులకు శ్రీమహాలక్ష్మీదేవిగా దర్శనమిచ్చారు. అర్చకులు అమ్మవారి సహస్రనామాలతో విశేషపూజలు జరిపి మహామంగళ హారతినిచ్చారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు. కాగా వివిధ ప్రాంతాల నుంచి పెద్దసంఖ్యలో తరలివచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయంలో కుంకుమ అభిషేక పూజలు జరిపి చీరసారె ఒడిబియ్యం సమర్పించుకుని మొక్కులు చెల్లించారు.

ఆంధ్రజ్యోతి
***
ANDHRAJYOTHY



హెల్ప్‌లైన్ నంబర్లు

దివ్యాంగులు, సీనియర్ సిటిజన్స్ సంక్షేమ శాఖ టోల్‌ఫ్రీ నెంబర్ 18005728980

నల్లగొండ	: 18004251442
యాదాద్రి	: 1800 425 7106
సూర్యాపేట	: 1800 425 1972

చికెన్ ధరలు

గుడ్డు డజన్ ధర : 60

జిల్లా	లైవ్	డ్రెస్	స్కిన్‌లెస్
యాదాద్రి	రూ.120	180	200
సూర్యాపేట	రూ.105	170	200
నల్లగొండ	రూ.110	180	210

ఉష్ణోగ్రత గరిష్ఠం 38.0 । కనిష్ఠం 23.0

కొనుగోలే బంగారమాయే

» తులం బంగారం రూ.91వేలు » పైపైకి ఎగబాకుతున్న పసిడి ధర



బంగారం మస్తు పిరమైంది. సామాన్య ప్రజలు కొనుగోలు చేయలేని స్థాయికి చేరింది. అమ్మాయి వివాహానికి కనీసం తులం బంగారమైనా కొనుగోలు చేద్దామనుకునే పేదలు పెరిగిన పసిడి ధరతో వెనకడుగు వేస్తున్నారు. తులమైనా పెట్టందే పెళ్లి ఎలా అంటూ ఆర్థికంగా మదనపడుతున్నారు. ఉమ్మడి జిల్లాలో నిత్యం 15 నుంచి 20 కిలోల బంగారం విక్రయాలు జరగాల్సి ఉండగా, పెరిగిన ధరలతో 60శాతం పైగా కొనుగోళ్లు తగ్గాయి. విక్రయాలు తగ్గడంతో బంగారం పనిచేసే వృత్తిదారులు పని లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. శుక్రవారం నాటికి 10 గ్రాముల బంగారం ధర రూ.91వేల పైచిలుకు ఉంది.

● (ఆంధ్రజ్యోతి, రామగిరి)

పన్ను చెల్లించేది అంతంతేనాయే

» చెల్లిస్తుంది రోజుకు రూ.150 మాత్రమే

» చెల్లించాల్సింది సుమారు రూ.5,400

» పెద్దమొత్తంలో ఎగవేస్తున్న బంగారం వర్తకులు



బంగారం కొనుగోలుపై వ్యాపారులు 3శాతం పన్ను ప్రభుత్వానికి చెల్లించాల్సి ఉంటుంది. తులం బంగారం ధర రూ.90వేలకు విక్రయిస్తే దీనిపై రూ.2,700 జీఎస్టీ చెల్లించాలి. కానీ ఉమ్మడి జిల్లాలో కొందరు వ్యాపారులు వ్యాపారాన్ని తక్కువగా చూపి జీఎస్టీ ఎగవేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఉమ్మడి జిల్లాలో సుమారు 760 జ్యూయలరీ దుకాణాలు ఉండగా, రోజుకు రూ.15.96 లక్షల జీఎస్టీ ఎగవేస్తున్నట్టు సమాచారం. ● (ఆంధ్రజ్యోతి, కోదాడ)

● 6లో

మైనార్టీల సంక్షేమానికి పెద్దపీట

మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి



ఇఫ్తార్ విందులో మాట్లాడుతున్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

నల్లగొండ, మార్చి 28 (ఆంధ్రజ్యోతి): మైనార్టీల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. శుక్రవారం రాత్రి జిల్లా కేంద్రంలోని క్లాక్ టవర్ సెంటర్ సమీపంలోని మదీన మసీద్‌లో ముస్లింలకు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఆయన మాట్లాడారు. రంజాన్ మాసం ముస్లింలకు ఎంతో పవిత్రమైనదని, నెల రోజుల పాటు కఠినమైన ఉపవాస దీక్షలు చేపట్టి అల్లా అనుగ్రహాన్ని పొందుతారన్నారు. ముస్లిం మైనార్టీలు అన్ని రంగాల్లో రాణించేలా ప్రభుత్వం అన్ని అవకాశాలు కల్పిస్తోందన్నారు. కార్యక్రమంలో మునిసిపల్ మాజీ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, అదనపు కలెక్టర్ శ్రీనివాస్, మునిసిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్, ముస్లిం పెద్దలు డాక్టర్ హఫీజ్‌ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం మద్దతు ధరల చట్టం చేయాలి

సీపీఎం నేత జూలకంటి రంగారెడ్డి



కలెక్టరేట్ ఎదుట ధర్నాలో మాట్లాడుతున్న జూలకంటి రంగారెడ్డి

నల్లగొండ టౌన్, మార్చి 28 (ఆంధ్రజ్యోతి): రైతులు పండించిన పంటలకు కేంద్ర ప్రభుత్వం మద్దతు ధరల చట్టం చేయాలని, అన్ని రకాల ధాన్యానికి రాష్ట్ర ప్రభుత్వం బోనస్ చెల్లించాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు జూలకంటి రంగారెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం కలెక్టరేట్ ఎదుట నిర్వహించిన ధర్నాలో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ఉత్పత్తి ఖర్చులకు 50శాతం కలిపి మద్దతు ధరలు నిర్ణయించాలన్న ప్రతిపాదనను కేంద్రం తుంగలోకి తొక్కిందన్నారు. మద్దతు ధర కోసం పెద్ద ఎత్తున ఉద్యమించాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా నిధులు సాగుచేస్తున్న రైతులందరికీ విడుదల చేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు సీపీఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి పాలడుగు నాగార్జున, ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, నారి అయిలయ్య, బండ శ్రీశైలం, సయ్యద్ హాషం, పాలడుగు ప్రభావతి, సిహెచ్.లక్ష్మీనారాయణ, వి.వెంకటేశ్వర్లు, గంజి మురళీధర్, పి.నర్సిరెడ్డి, మల్లం మహేష్, దండెంపల్లి సత్తయ్య, రవి, శశిధర్‌రెడ్డి, వినోద్, శ్రీను, పాల్గొన్నారు.

మహిళలు ఆరోగ్యంగా ఉండాలి

కలెక్టర్ ఇలా త్రిపాఠి



వైద్య సిబ్బంది, ఐసీడీఎస్ సిబ్బందితో కలెక్టర్ ఇలా త్రిపాఠి

పెద్దఅడిశర్లపల్లి, మార్చి 28 (ఆంధ్రజ్యోతి): మహిళలు ఆరోగ్యంగా ఉన్నప్పుడే ఏదైనా సాధించవచ్చని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. శుక్రవారం గుడిపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య ఆరోగ్యశాఖ, మహిళా శిశు సంక్షేమశాఖ సంయుక్తంగా నిర్వహించిన అవగాహన సదస్సులో ఆమె మాట్లాడారు. భావితరాల భవిష్యత్తు గర్భిణుల చేతుల్లోనే ఉందని, వారు తీసుకునే ఆహారం, జాగ్రత్తలపై పుట్టే పిల్లల భవిష్యత్ ఆధారపడి ఉంటుందన్నారు. ప్రతీ మహిళ తప్పనిసరిగా పౌష్టికాహారం తీసుకోవడంతో పాటు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలను చేయించుకోవాలన్నారు. దేవరకొండ ప్రాంతంలో మహిళల్లో రక్తహీనత, మాతా శిశు మరణాలు, బాల్యవివాహాలు తదితర సమస్యలు అధికంగా ఉన్నాయని, అందుకే ఈ ప్రాంతాల్లో మహిళలు వివిధ జబ్బులతో బాధపడుతున్నట్టు గుర్తించామన్నారు. వీటన్నింటినీ అరికట్టేందుకు మహిళల్లో పౌష్టికాహారం, సరైన సమయంలో వైద్య చికిత్సలు, పిల్లల సంరక్షణపై అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్టు తెలిపారు.

అనంతరం ఎంపీడీవో, తహసీల్దార్ కార్యాలయంలో వసతులను పరిశీలించారు. మండల కేంద్రంలో పోలీస్‌స్టేషన్, ఇతర కార్యాలయాలు ఏర్పాటు చేయాలని పలువురు నాయకులు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఏఎస్పీ మానిక, డీఎంహెచ్‌వో పుట్ల శ్రీనివాస్, జిల్లా సంక్షేమ అధికారి కృష్ణవేణి, వైద్యురాలు విజయ, ఎంపీడీవో పద్మ, తహసీల్దార్ మధుహాసిని, డాక్టర్ రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

రైతుల సమస్యలపై ప్రభుత్వం స్పందించాలి

బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రేమేందర్‌రెడ్డి



'రైతు సత్యాగ్రహం'లో మాట్లాడుతున్న ప్రేమేందర్‌రెడ్డి

నల్లగొండ టౌన్, మార్చి 28 (ఆంధ్రజ్యోతి): రైతుల సమస్యలపై ప్రభుత్వం వెంటనే స్పందించాలని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రేమేందర్‌రెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం కలెక్టరేట్ ఎదుట ఉమ్మడి నల్లగొండ జిల్లా బీజేపీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో నిర్వహించిన రైతు సత్యాగ్రహం'కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. యాసంగి సీజన్ పూర్తి కావస్తున్నా ఇంకా రైతు భరోసా ఇవ్వలేదన్నారు. పూర్తిస్థాయిలో రైతులకు రుణమాఫీ చేయాలని, ప్రధానమంత్రి ఫసల్ బీమాను అమలు చేయాలని, ఎండిన వరి చేలకు ఎకరానికి రూ.30వేల చొప్పున పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. పంటలు చేతికి వచ్చే వరకు సాగునీరు, విద్యుత్ కొరత లేకుండా చూడాలన్నారు. దొడ్డు రకం ధాన్యానికి సైతం రూ.500 బోనస్ ఇవ్వాలని, వరి కోతలు మొదలైనందున వెంటనే ఐకేపీ కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలన్నారు. కార్యక్రమంలో నల్లగొండ జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడు గడ్డం వెంకట్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు గొంగిడి మనోహర్ రెడ్డి, నాయకులు గోలి మధుసూదన్‌రెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి, సూర్యాపేట జిల్లా అధ్యక్షురాలు చల్లా శ్రీలతరెడ్డి, భువనగిరి జిల్లా అధ్యక్షుడు అశోక్‌గౌడ్, పడమటి జగన్ మోహన్‌రెడ్డి, పాల్గొన్నారు.

రంజాన్ వేళలు

ఇఫ్తార్: 6:34 (శనివారం సాయంత్రం)

సహర్: 4:51 (ఆదివారం ఉదయం)

హామీల అమలులో విఫలం: బీల్యానాయక్

చింతపల్లి, మార్చి 28(ఆంధ్రజ్యోతి): ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బీఆర్ఎస్ జిల్లానేత కేతావత్ బీల్యానాయక్ అన్నారు. రెండు రోజుల క్రితం బీఆర్ఎస్ నాయకుడు పడకంటి మల్లేష్ తల్లి చనిపోయిన విషయం తెలుసుకొని శుక్రవారం కుటుంబసభ్యులను పరామర్శించారు. ఆయనవెంట పడకంటి రాజు, కొర్ర రమేష్‌నాయక్, మోతీరాం, నేనావత్ జైపాల్‌నాయక్, శంకర్ పాల్గొన్నారు.

సౌరభ్ రాజ్‌పుత్‌కు నివాళి

మిర్యాలగూడ టౌన్, మార్చి 28(ఆంధ్రజ్యోతి): ఉత్తర్‌ప్రదేశ్‌లో ఇటీవల దారుణహత్యకు గురైన సౌరభ్ రాజ్‌పుత్ చిత్రపటం వద్ద బీసీ యువ విద్యార్థి సంఘ నాయకులు నివాళులర్పించారు. అమరవీరుల పార్కులో కొవ్వొత్తుల ప్రదర్శనతో సౌరభ్ ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు తిరుమలగిరి అంజి మాట్లాడుతూ ఇలాంటి హత్యలు జరగకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తగిన చర్యలు తీసుకోవాలన్నారు.

ఎల్ఆర్ఎస్ సందడే సందడి

● అరకోటి దాటిన వసూళ్లు



మునిసిపాలిటీలోని పట్టణ ప్రణాళిక విభాగంలో ఎల్ఆర్ఎస్ దరఖాస్తుదారులు

మిర్యాలగూడ టౌన్, మార్చి 28(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని మునిసిపల్ కార్యాలయంలో ఆదాయ సందడి కనిపించింది. ఆస్తి పన్ను వడ్డీపై పురపాలక శాఖ 90శాతం రాయితీ ప్రకటించడంతో పట్టణ వాసులు పన్ను చెల్లించేందుకు కార్యాలయానికి క్యూ కడుతున్నారు. మరోవైపు ఎల్ఆర్ఎస్ క్రమబద్ధీకరణకు వన్‌టైం సెటిల్‌మెంట్ (ఓటీఎస్) విధానం అమలు చేయడంతోపాటు ఫీజులో 25 శాతం రాయితీని ప్రభుత్వం ప్రకటించడంతో దరఖాస్తుదారులు మునిసిపల్ కార్యాలయానికి వస్తున్నారు. ఈనేపథ్యంలో కార్యాలయంలో రద్దీ నెలకొంది. మరోవైపు ఆర్థిక సంవత్సరం ముగుస్తుండటం, మార్చి 31నాటికే ఇరు విభాగాలపై రాయితీ వర్తిస్తుందని ప్రభుత్వం పేర్కొనడంతో గృహ, ప్లాట్ల యజమానులు ఫీజులు చెల్లించేందుకు పోటీపడుతున్నారు.

ఆదాయం అంతకంతకు..

మొన్నటి వరకూ పన్ను వసూళ్లకు మునిసిపల్ ఉద్యోగులు పడిగాపులు కాశారు. ఇంటింటికీ తిరుగుతూ, మొండి బకాయిదారులకు నోటీసులిస్తూ ఆస్తి పన్ను సేకరించారు. అయితే హఠాత్తుగా ప్రభుత్వం వడ్డీపై 90శాతం రాయితీ ప్రకటించడంతో పట్టణ ప్రజలు ఆస్తి పన్ను చెల్లింపునకు ఆతృత ప్రదర్శిస్తున్నారు. ఆర్థిక సంవత్సరాంతంలోని చివరిరెండు రోజులు ఉగాది, రంజాన్ పండుగల కారణంగా సెలవులు రావడంతో ఈ పరిస్థితి ఏర్పడిందని మునిసిపల్ అధికారులు తెలిపారు.

సమష్టిగా పని చేస్తున్నాం



పౌరసేవలందించేందుకు, పన్ను వసూలు చేసేందుకు సమష్టిగా కృషి చేస్తున్నాం. మా అధికారులు, ఉద్యోగులు సమన్వయంతో పనిచేస్తున్నారు. ఆస్తి పన్ను వసూళ్లలో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన వార్డు ఆఫీసర్లది ప్రత్యేక పాత్రని చెప్పొచ్చు. పన్ను వసూళ్లలో నాలుగు రోజులుగా టాప్‌టెన్ యూఎల్‌బీలలో నిలవడం అందరి కృషి ఫలితమే. శుక్రవారంవరకు ఆస్తి పన్ను వసూలు అరకోటి దాటింది.

ఎండీ యూసుఫ్, మునిసిపల్ కమిషనర్

మూగజీవాల దాహార్తి తీర్చేందుకు..

మిర్యాలగూడ టౌన్, మార్చి 28(ఆంధ్రజ్యోతి): పట్టణంలో మూగజీవాల దాహార్తి తీర్చేందుకు తాగునీటి కుండీలను ఏర్పాటు చేస్తున్నట్లు మునిసిపల్ కమిషనర్ మహ్మద్ యూసుఫ్ తెలిపారు. కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ కుక్కలు, కోతులు, పక్షుల దాహార్తిని తీర్చేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఎండ తీవ్రతకు వీధి కుక్కలకు పిచ్చి లేసే అవకాశముందని, దానిని దృష్టిలో పెట్టుకుని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. అనాథలు, యాచకులకు వసతి ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. సమావేశంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ వెంకటరమణ, జ్ఞానేశ్వరి, శ్వేత తదితరులు పాల్గొన్నారు.

నకిలీ పాస్‌బుక్‌లు ఎక్కడివి?

● రెవెన్యూ కార్యాలయం నుంచి దొంగిలించారా? ● నిందితులకు అధికారులు సహకరించారా? ● విచారణను వేగవంతం చేసిన పోలీసులు



2018లో మంజూరు చేసినట్లు డాటా ఎంట్రీ చేసిన పాస్‌బుక్‌లు

మిర్యాలగూడ, మార్చి 28(ఆంధ్రజ్యోతి): డబ్బులు ఇస్తే అటవీ భూములకు పట్టాలు ఇస్తామని ఓ ముఠా నకిలీ పాస్‌బుక్‌ల దందా కొనసాగించింది. ఇందుకు సంబంధించిన కేసు విచారణను పోలీసులు ముమ్మరం చేసినట్లు తెలుస్తోంది. నకిలీ పాసుబుక్‌ల వ్యవహారంలో ఓ విలేజ్ ఫారెస్ట్ కమిటీ మాజీ చైర్మన్ ప్రసాద్‌నాయక్ కీలకంగా వ్యవహరించినట్లు పోలీసులు గుర్తించారు. ఈ ఘటనలో అతనికి సహకరించిన వారు ఎవరనే దానిపై దృష్టి సారించి కూపీ లాగుతున్నట్లు తెలుస్తోంది. పాస్‌బుక్‌లు, వాటిపై అతికించిన హోలోగ్రామ్‌లు ఒరిజినల్‌గా భావిస్తున్న పోలీసులు వాటిని ఎక్కడి నుంచైనా దొంగిలించారా..? ఎవరైనా అధికారి నుంచి తీసుకున్నారా? అనే కోణంలో విచారణ సాగిస్తున్నట్లు సమాచారం. ఒరిజినల్ పాస్‌బుక్‌లోని కొన్ని పేజీలు చించి, నకిలీ బుక్‌లో అతికించి, లబ్ధిదారులకు ఇచ్చినట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. నల్లగొండ జిల్లా తిరుమలగిరి సాగర్ మండలంలోని తండానుంచి మిర్యాలగూడకు ప్రాంతానికి మకాం మార్చి మీ సేవా సెంటర్ నిర్వాహకులు, మరొకరితో కలిసి ప్రసాద్ యథేచ్ఛగా నకిలీ పాస్‌బుక్‌ల దందాకు పాల్పడుతూ గత మూడు నాలుగేళ్లుగా అనేక మంది నుంచి రూ.లక్షల్లో డబ్బులు దండుకున్నట్లు అనుమానిస్తున్నారు.

పోలీసుల అదుపులో నిందితులు?

పాస్‌బుక్‌ల్లో డాటా ఎంట్రీ చేసి డిజిటల్ సంతకాలను ఫోర్జరీ చేసి ఇచ్చిన వారెవరనే దానిపై పోలీసులు దర్యాప్తు వేగవంతం చేసినట్లు తెలుస్తోంది. ప్రసాద్ నాయక్ మీ సేవా సెంటర్ నిర్వాహకుల సహకారం తీసుకున్నాడా? అనే కోణంలో విచారణ కొనసాగిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. అందుకు సంబంధించి త్రిపురారం మండలానికి చెందిన ఓ వ్యక్తితోపాటు ముఠాలోని మరో కీలక వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు, మరొకరు పరారీలో ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం. రెండు ప్రత్యేక పోలీసు బృందాలు రంగంలోకి దిగినట్లు తెలిసింది.

అధికారుల అండతోనేనా?

మిర్యాలగూడలో ఓ మెడికల్ షాపు నిర్వాహకుడికి 20ఎకరాలకు తిరుమలగిరి సాగర్ మండలం నేతాపూర్ గ్రామానికి సంబంధించిన సర్వే నెం.62/ఈ4లో 16 ఎకరాల రెండు గుంటల భూమికి సంబంధించిన పాస్‌బుక్ 2018 ఏప్రిల్ 25, సర్వే నెం.62/అ/3లో 5 ఎకరాల 32 గుంటలకు చెందిన పాస్‌బుక్‌ను 2018 మే, 21న మంజూరు చేసినట్లు అనువంశికంగా ఆ భూమిని పొందినట్లు తయారు చేసిన పట్టా పాస్‌బక్‌లను ఇవ్వగా, ఆ సర్వే నెంబరు పహణీలో ఎంటర్‌కాకపోవడంతో నకిలీవని గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. కాగా పాస్‌బుక్‌లు ప్రభుత్వం ముద్రించినవని గుర్తించి ఈ దందాలో ఎవరైనా రెవెన్యూ అధికారి హస్తం ఉందా? రిజిస్ట్రేషన్ అయిన తర్వాత పూర్తిస్థాయిలో డబ్బులు ముట్టిన తదుపరి పహణీలో చేర్చే కుట్ర చేశారా? లేదంటే ప్రభుత్వ కార్యాలయం నుంచి దొంగిలించారా? అనే కోణంలో పోలీసులు విచారణ చేపట్టినట్లు తెలుస్తోంది.

సీఐల బదిలీల వల్లే జాప్యం ?

అటవీ భూములకు పట్టాలు ఇస్తానని చెప్పిన ప్రసాద్ నాయక్‌కు పెద్దఎత్తున డబ్బులు ముట్టజెప్పి రిజిస్ట్రేషన్ నకిలీదని తెలిసి మిర్యాలగూడ రూరల్, వన్‌టౌన్ స్టేషన్లలో బాధితులు ఫిర్యాదు చేయగా డీఎస్పీ రాజశేఖర్‌రాజు రూరల్ సీఐ వీరబాబు, నాగార్జున సాగర్ సీఐ బీసన్న ఆధ్వర్యంలో రెండు దర్యాప్తు టీమ్‌లను ఏర్పాటు చేసి విచారణ చేపట్టారు. కాగా గత 10 రోజుల క్రితం ఇరువురు సీఐలకు స్థాన చలనం జరగడంతో దర్యాప్తు మందగించింది. ఇటీవల నూతనంగా బాధ్యతలు చేపట్టిన సీఐలు పీఎన్‌డీ ప్రసాద్, శ్రీను నాయక్ ఆధ్వర్యంలో తిరిగి విచారణను వేగవంతం చేసినట్లు సమాచారం.

త్వరలో నిందితులను పట్టుకుంటాం

నకిలీ పాస్ బుక్‌ల కేసులో నిందితులను త్వరలోనే పట్టుకుంటాం. దర్యాప్తు చివరి దశలో ఉంది. కీలక నిందితుడి కోసం వెతుకుతున్నాం. కేసు వివరాలను త్వరలోనే వెల్లడిస్తాం.

రాజశేఖర్‌రాజు, డీఎస్పీ

కేంద్రం ఇచ్చిన హామీలను నెరవేర్చాలి



నిరసనలో పాల్గొన్న పాదూరి శశిధర్‌రెడ్డి, నాయకులు

వేములపల్లి, మార్చి 28(ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం గతంలో రైతు సంఘాలకు రాత పూర్వకంగా ఇచ్చిన హామీలను అమలు చేయాలని సీపీఎం మండల కార్యదర్శి పాదూరి శశిధర్‌రెడ్డి డిమాండ్ చేశారు. పంజాబ్ రైతుల అణచివేతకు నిరసనగా శుక్రవారం మండల కేంద్రంలో ఆల్ ఇండియా కిసాన్‌మోర్చ పిలుపుమేరకు నిరసన వ్యక్తం చేస్తూ మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం దొడ్డిదారిన సమీకృత మార్కెట్ చట్టాన్ని తెచ్చి కార్పొరేట్ కంపెనీలకు వ్యవసాయాన్ని అప్పజెప్పే ప్రయత్నం చేస్తోందన్నారు. తద్వారా విద్యుత్ రెగ్యులేటరీ బిల్లు తీసుకొచ్చి రైతాంగం, సామాన్య ప్రజల మీద విద్యుత్ భారం మోపేందుకు కేంద్రం ప్రయత్నిస్తోందన్నారు. గతంలో స్వామినాథన్ కమిటీ ఇచ్చిన రిపోర్ట్‌ను తక్షణమే అమలు చేసి రైతులకు మద్దతు ధర, గ్యారెంటీ చట్టాన్ని తీసుకురావాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పాల్వాయి రాంరెడ్డి, సీపీఎం నాయకులు రొండి శ్రీనివాస్, పాదూరి గోవర్ధని, చల్లబొట్ల ప్రణీత్‌రెడ్డి, రెమడాల భిక్షం, వడ్డెగాని సైదులు, అనిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, పెంటమల్ల సుకన్య, పాల్గొన్నారు.

సీఐకి గిరిజన సంఘాల సన్మానం



సీఐని అభినందిస్తున్న శంకర్ నాయక్, సంఘం నేతలు

నాగార్జునసాగర్, మార్చి 28(ఆంధ్రజ్యోతి): నాగార్జునసాగర్ పోలీస్ సర్కిల్ నూతన సీఐగా బాధ్యతలు స్వీకరించిన శ్రీనునాయక్‌ను శుక్రవారం తెలంగాణ రాష్ట్ర గిరిజన సంఘం(టీఆర్‌జీఎస్) నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సీఐని శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో టీఆర్‌జీఎస్ నాయకులు కొర్ర శంకర్ నాయక్, జవహర్‌నాయక్, నరేష్, ఆశోక్ నాయక్, రాజు నాయక్, లాలు, రమేష్, ముని పాల్గొన్నారు.

మహనీయుల జయంతిని ఘనంగా నిర్వహించాలి



అభివాదం చేస్తున్న ఐక్యవేదిక నాయకులు

మిర్యాలగూడ, మార్చి 28 (ఆంధ్రజ్యోతి): జగ్జీవన్‌రాం, జ్యోతిరావుపూలే, అంబేడ్కర్‌ల జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని దళిత, బీసీ సంఘాల నాయకులు పిలుపు నిచ్చారు. శుక్రవారం స్థానిక బీసీ భవన్‌లో ఎస్సీ, ఎస్టీ, బీసీ సంఘాల నేతల ఐక్య వేదిక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వస్కుల మట్టయ్య, తాళ్లపల్లి రవి, మారం శ్రీనివాస్, తలకొప్పుల సైదులు మాట్లాడుతూ ఏప్రిల్ 5న బాబు జగ్జీవన్‌రాం జయంతి, 11న మహాత్మా జ్యోతిబాపూలే, 14న అంబేడ్కర్ జయంతి సభలను ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించాలన్నారు. అణగారిన వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం పాటుపడిన నేతలను స్మరిస్తూ వాడవాడలా ఉత్సవాలు జరపాలన్నారు. అనంతరం మహనీయుల విగ్రహాలను శుభ్రపరిచి రంగులు వేయాలని మునిసిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో మచ్చ ఏడుకొండలు, బొప్పాని నగేష్, నాగభూషణం, పుట్టల దినేష్, వజ్రగిరి అంజయ్య, తిరుమలగిరి అంజి, మడుపు శ్రీను, ఈశ్వరాచారి, కాశీ, కిరణ్, ఇమ్మానియేల్, మహేశ్‌గౌడ్, పూసల సత్యనారాయణ పాల్గొన్నారు.

మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

● నాగార్జునసాగర్, దేవరకొండ ఎమ్మెల్యేలు కుందూరు జైవీర్‌రెడ్డి, నేనావత్ బాలునాయక్





ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి, ముస్లింలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే బాలూనాయక్

హాలియా, మార్చి 28 (ఆంధ్రజ్యోతి): మైనార్టీల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం హాలియాలో నాగార్జునసాగర్ నియోజకవర్గ ముస్లింలకు ఇచ్చిన ఇఫ్తార్‌విందులో పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ముస్లింల సంక్షేమానికి విశేషంగా కృషి చేస్తుందని, ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను ముస్లింలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం ప్రార్థనలు నిర్వహించి ముస్లింలకు ఇఫ్తార్‌విందు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో పీసీసీ సభ్యులు కర్నాటి లింగారెడ్డి, స్పెషల్ ఆఫీసర్ రాజ్‌కుమార్, తహసీల్దార్లు రఘు, కృష్ణయ్య, అనిల్, మండల అధ్యక్షుడు కుందూరు వెంకట్‌రెడ్డి, కాకునూరి నారాయణగౌడ్, యడవెల్లి నరేందర్‌రెడ్డి, గడ్డం సాగర్‌రెడ్డి, చింతల చంద్రారెడ్డి, గౌని రాజారమేష్‌యాదవ్, వెంపటి శ్రీనివాస్, ఏజీపీ ఉన్నం చిన్నవీరయ్య, మట్టారెడ్డి, ఆర్ఐ నవీన్, మదార్, మోహినుద్దీన్, బాబుద్దీన్, అన్వరుద్దీన్, నజీరుద్దీన్, మౌలానా, ఖదీర్, జహీర్, హుస్సేన్, అక్బర్ పాల్గొన్నారు.

రంజాన్ పండుగను ఘనంగా జరుపుకోవాలి

దేవరకొండ: రంజాన్ ఉపవాస దీక్షలు చేపట్టిన ముస్లింలు రంజాన్‌ను ఘనంగా జరుపుకోవాలని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. శుక్రవారంరాత్రి దేవరకొండ రాయల్ ఫంక్షన్‌హాల్‌లో ముస్లిం సోదరులకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో పాల్గొని మాట్లాడారు. రంజాన్ మాసంలో పిల్లల నుంచి వృద్ధుల వరకు కఠోర నియమాలతో ఉపవాస దీక్షలు చేయడం గొప్ప విషయమన్నారు. మత సామరస్యానికి ప్రతీకగా రంజాన్ నిలుస్తుందని, ప్రభుత్వం మైనారిటీల సంక్షేమానికి కృషి చేస్తుందన్నారు. అంతకుముందు రంజాన్ పండుగను పురస్కరించుకొని పేద ముస్లింలకు నిత్యావసర సరుకులు(తోఫా) పంపిణీ చేసి మాట్లాడారు. కార్యక్రమంలో ఆర్డీవో రమణారెడ్డి, తహసీల్దార్ సంతోష్‌కిరణ్, మునిసిపల్ కమిషనర్ సుదర్శన్, సీఐ నరసింహులు, సిరాజ్‌ఖాన్, వేణుధర్‌రెడ్డి, రహత్‌అలీ, అజీముద్దీన్, ఇలియాస్, నజీర్ అక్మల్, యూసూఫ్ తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన వైద్యసేవలు అందించాలి

● డీసీహెచ్ఎస్ డాక్టర్ మాతృనాయక్

దేవరకొండ, మార్చి 28(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు డాక్టర్లు, సిబ్బంది అందుబాటులో ఉండి మెరుగైన వైద్యసేవలు అందించాలని డీసీహెచ్ఎస్ డాక్టర్ మాతృనాయక్ అన్నారు. శుక్రవారం దేవరకొండ ప్రాంతీయ ఆసుపత్రిని తనిఖీ చేశారు. డయాలసిస్, ల్యాబ్, గైనకాలజీ విభాగాలను పరిశీలించి ఆసుపత్రిలో అందుతున్న వైద్యసేవలను రోగులను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో ఇటీవల బోరువేసి మంచినీటి సమస్యను పరిష్కరించినట్లు తెలిపారు. కలెక్టర్ ఇలాత్రిపాఠి, దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్‌లు దేవరకొండ ఆసుపత్రి అభివృద్ధిపై దృష్టి సారించినట్లు తెలిపారు. శానిటేషన్ నిర్వహణ తీరును ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రవిప్రకాష్‌ను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో పరిసరాలను శుభ్రంగా ఉంచాలన్నారు.

బంజారాల హర్షం

హాలియా, మార్చి 28 (ఆంధ్రజ్యోతి): అసెంబ్లీలో శుక్రవారం బంజారాల గోర్‌బోలీ భాషను 8వ షెడ్యూల్‌లో చేర్చేందుకు ఏకగ్రీవంగా తీర్మానం చేసినందుకు సీఎం రేవంత్‌రెడ్డి, సాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డిలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ మేరకు నియోజకవర్గ బంజారాల సేవా సంఘం ఆధ్వర్యంలో హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యేను సన్మానించారు. కార్యక్రమంలో ఆంగోతు భగవాన్‌నాయక్, రవికుమార్, భాస్కర్‌నాయక్, సక్రునాయక్, పాండునాయక్ పాల్గొన్నారు.

క్రీడలతో స్నేహభావం పెంపొందుతుంది

● మాజీ జడ్పీటీసీ గాలి రవికుమార్‌గౌడ్

గుర్రంపోడు, మార్చి 28 (ఆంధ్రజ్యోతి): క్రీడలతో స్నేహభావం పెంపొందుతుందని మాజీ జడ్పీటీసీ గాలి రవికుమార్‌గౌడ్ అన్నారు. శుక్రవారం మండలకేంద్రంలోని శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి 8వ వార్షికోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన జిల్లాస్థాయి క్రికెట్ పోటీలను ప్రారంభించి మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లో క్రీడా పోటీలను ఏర్పాటు చేయడం వల్ల క్రీడాకారుల మధ్య స్నేహభావం పెంపొందుతుందన్నారు. క్రీడలతో మానసిక ఉల్లాసంతోపాటు శారీరక దృఢత్వం పెరుగుతుందన్నారు. అనంతరం క్రికెట్ నిర్వాహకులు షేక్ మౌలానా, వెలుగు సత్యనారాయణ మాట్లాడుతూ క్రికెట్ పోటీల్లో జిల్లాస్థాయినుంచి 27 జట్లు పాల్గొంటున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు వెలుగపురి కరుణాకర్‌రావు, షేక్ సయ్యద్‌మియా, జాల చిన్నసత్తయ్య యాదవ్, పగిళ్ల లాలయ్య, గుండెబోయిన కిరణ్, చాడ చక్రవర్తి, వడ్డెగోని సైదులుగౌడ్, ఏడుకొండల్ పాల్గొన్నారు.

పెద్దఅడిశర్లపల్లి: మండలంలోని అంగడిపేట ఎక్స్‌రోడ్డు వద్ద ఉగాది, శ్రీరామనవమి పండుగ సందర్భంగా మారమ్మ యూత్ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి క్రికెట్ పోటీలు ప్రారంభమయ్యాయి. నల్లగొండ సూర్య ఆస్పత్రి డాక్టర్ పాల్వాయి వెంకట్‌రెడ్డి, కాంగ్రెస్ సీనియర్‌నేత వీరమళ్ల పరమేష్ రిబ్బన్ కట్‌చేసి మాట్లాడారు. ఉగాది, శ్రీరామనవమి పండుగ సందర్భంగా ఆటలపోటీలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందన్నారు. గెలుపోటమితో సంబంధం లేకుండా స్నేహపూర్వకంగా పోటీల్లో పాల్గొనాలని క్రీడాకారులకు వెంకట్‌రెడ్డి సూచించారు. కార్యక్రమంలో వంగాల శ్రీనివాస్‌రెడ్డి, ఘనపురం శంకర్, వీరమళ్ల సతీష్‌కుమార్, శ్రీనునాయక్ పాల్గొన్నారు.

మిషన్ భగీరథ నీళ్లు అందక అవస్థలు



పైప్‌లైన్‌ను సరిచేసుకుంటున్న గ్రామస్థులు

తిరుమలగిరి(సాగర్), మార్చి 28(ఆంధ్రజ్యోతి): మండలకేంద్రంలోని కొత్త ఎస్సీ కాలనీలోని పలు ఇళ్లకు మిషన్ భగీరథ నీళ్లు అందకపోవడంతో అక్కడి స్థానికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గత 15 రోజులుగా ఎస్సీ కాలనీలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల వెనుక వైపు ఉన్న బజారులో మిషన్ భగీరథ నీళ్లు రావట్లేదని తెలిపారు. దీంతో మండే వేసవికాలంలో నీళ్లకోసం తీవ్ర ప్రయాసలు పడుతున్నామన్నారు. మిషన్ భగీరథ పైపుల నుంచి సరిపడంత సరఫరా లేకపోవడంతో తమ ఇళ్లలోకి నీళ్లు అందట్లేదని వారు వాపోతున్నారు. అధికారులు నీటి సరఫరా గురించి పర్యవేక్షణ చేయకపోవడంతో గత్యంతర లేక తామే పైపులకు సంబంధించిన మరమ్మతులు చేసుకుంటున్నట్లు తెలపడం గమనార్హం. ఈ పరిస్థితుల్లో తాగునీటితోపాటు ఇంట్లో అవసరాల కోసం సమీపంలో ఉన్న బోర్, సరిగా పనిచేయని చేతి పంపుపై ఆధారపడుతూ నీటిని తెచ్చుకుంటున్నట్లు స్థానిక మహిళలు పేర్కొంటున్నారు. గత 15రోజులుగా నీళ్ల సరఫరా లేనప్పటికీ అధికారులు పట్టించుకున్న దాఖలాలు లేవని వారు ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి తమ ఇండ్లలోకి నీళ్లు సక్రమంగా వచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

ఫలితం ఆశించకుండా పని చేయాలి

● ఎమ్మెల్సీ శంకర్ నాయక్



శంకర్‌నాయక్‌ను సన్మానిస్తున్న స్థానికులు

మిర్యాలగూడ, మార్చి 28(ఆంధ్రజ్యోతి): ఫలితం ఆశించకుండా పని చేయాలని ఎమ్మెల్సీ కేతావత్ శంకర్‌నాయక్ అన్నారు. శంకర్‌నాయక్‌ను పట్టణంలోని రాఘవేంద్ర అపార్ట్‌మెంట్ కమిటీ ఘనంగా సన్మానించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాంతాలకు, పార్టీలకు అతీతంగా తనను ఆదరిస్తున్నారన్నారు. ఎమ్మెల్సీగా ఈ ప్రాంతాభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు. అనంతరం ఎమ్మెల్సీ దంపతులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జడ్పీ కోఆప్షన్ మాజీ మెంబర్ మోసిన్‌అలీ, చవ్వా వెంకటరెడ్డి, దండ పిచ్చిరెడ్డి, ఎం.సత్యనారాయణరెడ్డి, రుద్రోజు కిషోర్, చెరుపల్లి కరుణాకర్, అత్తి వెంకటేశ్వర్లు, అప్పారావు, కాంగ్రెస్ నాయకులు మాలి కాంతారెడ్డి, ఎండీ. నాజీమ్ ఎంఏ సలీం, ఎండీ. గౌస్ తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి



శ్రమదానం నిర్వహిస్తున్న విద్యార్థినులు

డిండి, మార్చి 28(ఆంధ్రజ్యోతి): ప్రతీ ఒక్కరు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ నారాయణరెడ్డి అన్నారు. శుక్రవారం పాఠశాల, కళాశాలలో స్వచ్ఛ పక్వాడ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిసరాల్లో చెత్తా, చెదారం, మురుగునీరు పేరుకుపోవడంవల్ల ఈగలు, దోమలు వృద్ధిచెంది వ్యాధులు ప్రబలుతాయని చెప్పారు. పాఠశాల ఆవరణంలో ఉన్న చెత్తను తొలగించి శుభ్రపరిచారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ శ్యాం, విజయ్‌కుమార్, శ్రీలత, సుశీల, వెంకటేశ్వర్లు, కోదండ రామారావు, జగన్నాధం, చెన్నయ్య, సోమయ్య, బాలకృష్ణ పాల్గొన్నారు.

స్వామినాథన్ కమిషన్ సిఫారసులను అమలు చేయాలి



ఆందోళన నిర్వహిస్తున్న రైతు సంఘం నాయకులు

మాడ్గులపల్లి, మార్చి 28(ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం స్వామినాథన్ కమిషన్ సిఫారసులను అమలుచేసి రైతులను ఆదుకోవాలని రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు దేవిరెడ్డి అశోక్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలకేంద్రంలో రైతు సంఘం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల ఉద్యమ సమయంలో కేంద్ర ప్రభుత్వం రైతుల సమస్యలను పరిష్కరిస్తామని చెప్పి ఇంతవరకు అమలు చేయలేదన్నారు. రైతు సంఘం నాయకులపై పెట్టిన కేసులను వెంటనే ఎత్తివేయాలన్నారు. కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్షుడు దేవిరెడ్డి మల్లారెడ్డి, నాయకులు రొండి శ్రీనివాస్, పుల్లెంల శ్రీకర్, వెంకటాచారి, బత్తుల శైలేంద్ర, పద్మ, సరస్వతి, రమాదేవి, కన్నయ్య, సీతారాంరెడ్డి, భిక్షం పాల్గొన్నారు.

ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన పోస్టర్ ఆవిష్కరణ

చింతపల్లి, మార్చి 28(ఆంధ్రజ్యోతి): మండలంలోని పోలేపల్లిరాంనగర్‌లోని మైసమ్మ ఆలయంలో ఏప్రిల్ 2న ధ్వజప్రతిష్ఠాపనకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను శుక్రవారం ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ ఆవిష్కరించారు. మండలంలోని పోలేపల్లిరాంనగర్‌కు చెందిన రాజకీయ ప్రముఖులు ఎమ్మెల్యేను కలిసి రావాలని కోరుతూ ఆహ్వానపత్రికను అందించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ సిద్ధగోని కృష్ణగౌడ్, మాజీ ఎంపీటీసీ మునుకుంట్ల శేఖర్ గౌడ్ పాల్గొన్నారు.